RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY  తెలుగు దినపత్రిక

| మల్కాజిగిరి MALKAJGIRI | సంపుటి : 3 VOLUME : 3 | సంచిక : 247 ISSUE NO : 247 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ EDITOR : MERUGU CHANDRAMOHAN | శనివారం, మార్చి,28, 2026 Saturday, March,28, 2026 | పేజీలు : 8 వెల : రూ.4/- PAGES : 8 RS : 4 /- |
|---|---|---|---|---|---|



## కమనీయం..
# సీతారామ కళ్యాణం...

- మిథిలా మండపంలో కన్నుల పడువగా కళ్యాణోత్సవం
- పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన సీఎం దంపతులు - రామనామంతో మార్మోగిన భద్రాద్రి..భారీగా హాజరైన ప్రజలు - పలవురు మంత్రులు, ప్రముఖుల రాక...

**భద్రాచలం,మార్చి 27,తెలంగాణ దిశ :** శ్రీరామ నవమి సందర్భంగా భద్రాచలంలో శ్రీసీతారాముల కల్యాణోత్సవం కన్నులపండువగా కొనసాగింది. వేదపండితుల మంత్రోచ్చారణలతో రఘురాముడి కళ్యాణం రమణీయంగా సాగింది. రాములవారిని, సీతమ్మను మిథిలా మండపంలో వేంచేసి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సీతారాముల కళ్యాణాన్ని తిలకించేందుకు తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. దీంతో భద్రాచలం వీధులు రామనామ స్మరణతో మార్మోగాయి. తెలంగాణ ప్రభుత్వం తరపున స్వామి వారికి సీఎం రేవంత్‌రెడ్డి, గీత దంపతులు పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఈ కల్యాణోత్సవంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు భద్రాచలం ఆలయ అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ భూమిపూజ చేశారు. తొలి విడతలో రూ.351 కోట్లతో చేపట్టే పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో శ్రీసీతారాముల కల్యాణోత్సవంఅంగరంగ వైభవంగా జరిగింది. మిథిలా స్టేడియంలోని మండపంలో వేద మంత్రోచ్చరణల నడుమ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా శ్రీసీతారాములను పల్లకిలో ఊరేగింపుగా మండపానికి తీసుకొచ్చారు. శుక్రవారం ఉదయం 10:30 గంటలకు స్వామివారి కల్యాణ ఘట్టం మొదలైంది. అభిజిత్ లగ్నంలో సీతారామయ్యల శిరస్సుపై ఆలయ అర్చకులు జీలకర్ర, బెల్లం పెట్టారు. ఆపై సీతమ్మ మెడలో రామయ్య మాంగళ్యధారణ చేశారు. అనంతరం తలంబ్రాల వేడుక నిర్వహించారు. ఆలయ అర్చకులు ఇతర కార్యక్రమాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. భద్రాద్రిలో



జరుగుతున్న సీతారామయ్య కల్యాణాన్ని వీక్షించేందుకు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా వివిధ రాష్ట్రాల నుంచి శ్రీరాముని భక్తులు భారీగా తరలివచ్చారు. శ్రీరామ నామస్మరణతో మిథిలా స్టేడియం ప్రాంగణం మార్మోగింది.



## అమెరికా సైనికులకు ఆశ్రయమిస్తే..
# టార్గెట్ తప్పదు
## గల్ఫ్ హోటళ్లకు ఇరాన్ అల్టిమేటం

ఢిల్లీ,: పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో ఇరాన్ కీలక హెచ్చరికలు జారీ చేసింది. అమెరికా సైనికులకు ఆశ్రయం కల్పిస్తున్న బహ్రెయిన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)లోని హోటళ్లకు అల్టిమేటం ఇచ్చింది. అమెరికా సైనిక సిబ్బందికి ఆశ్రయం కల్పించడం కొనసాగిస్తే, ఆ హోటళ్లను చట్టబద్ధమైన సైనిక లక్ష్యాలుగా పరిగణిస్తామని స్పష్టం చేసింది. ఈ మేరకు ఇరాన్ సెమీ-అఫీషియల్ వార్తా సంస్థ ఫార్స్ ఒక కథనాన్ని ప్రచురించింది.



## ప్రధాని మోదీపై ట్రంప్
# ప్రశంసలు
### పశ్చిమాసియా సంక్షోభం వేళ ఆసక్తికర పరిణామం

ఢిల్లీ,: పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్న తరుణంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత ప్రధాని నరేంద్ర మోదీపై ప్రశంసల వర్షం కురిపించారు. "మేమిద్దరం పనులు చక్కబెట్టగల నాయకులం" అంటూ ట్రంప్ చేసిన వ్యాఖ్యలను భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం శుక్రవారం సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇరు దేశాల మధ్య సంబంధాలు భవిష్యత్తులో మరింత బలపడతాయని ఈ పోస్ట్ ద్వారా అమెరికా విశ్వాసం వ్యక్తం చేసింది. "భారత్‌తో మా అద్భుతమైన సంబంధం రాబోయే కాలంలో మరింత పటిష్ఠమవుతుంది.



**నిజామాబాద్,మార్చి 27,తెలంగాణ దిశ :** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కీలక ప్రకటన చేశారు. ఏప్రిల్ 25న ఉదయం 10గంటలకు నూతన రాజకీయ పార్టీ స్థాపించబోతున్నట్లు వెల్లడించారు. మేడ్చల్ జిల్లా మునీరాబాద్‌లోని అధ్వయ కన్వెన్షన్‌లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పార్టీ ప్రకటన చేయబోతున్నట్లు చెప్పారు. అదే రోజు పార్టీ పేరు, జెండాను ప్రకటిస్తామన్నారు. శ్రీరామనవమి మంచి రోజు కాబట్టి ఇవాళ ప్రకటన చేస్తున్నట్లు చెప్పారు. యువత, మహిళలకు మా పార్టీలో మంచి స్థానం ఉంటుంది. ఇన్నాళ్లూ మగవాళ్లు ఏర్పాటు చేసిన పార్టీలను చూశారు. తెలంగాణ ఆడబిడ్డగా నేను పార్టీ పెడితే ఎలా ఉంటుందో మీరే చూస్తారని అన్నారు. ఈ మేరకు నూతన రాజకీయ పార్టీపై గతకొంతకాలంగా వస్తున్న ఊహాగానాలకు తెరదించుతూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కీలక ప్రకటన చేశారు. ఏప్రిల్ 25న ఉదయం 10 గంటలకు కొత్త పార్టీని స్థాపించనున్నట్లు తెలిపారు. మేడ్చల్‌లోని మునీరాబాద్ వద్ద అద్వయ ఫంక్షన్ హాలులో జెండా ఆవిష్కరణ చేస్తామని ప్రకటించారు.



## ఇక తెలంగాణ ఆడబిడ్డ
# పార్టీ

- 25న పార్టీ పేరును, జెండాను, ఎజెండాను ప్రకటిస్తా
- మేడ్చెల్ మునీరాబద్ వేదికగా పార్టీని వెల్లడిస్తా
- శ్రీరామనవమి రోజు కాబట్టి ప్రకటన చేస్తున్నా
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రకటన



## 30 బీహార్ సిఎం పదవికి
# నితీశ్ రాజీనామా

పాట్నా, మార్చి27: బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ మార్చి30న సీఎం పదవికి రాజీనామా చేయనున్నారు. అలాగే ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా చేసే అవకాశం ఉంది. ఈనెల 16న రాజ్యసభకు నితీశ్ ఎన్నికయ్యారు. రాజ్యాంగ ప్రకారం ఒక వ్యక్తి ఒకేసారి రెండు సభల్లో పదవులు నిర్వహించరాదు. ఒక పదవిని 14 రోజుల్లోపు వదులుకోవాల్సి ఉంటుంది. ప్రస్తుతం బిహార్ శాసనసభ, శాసన మండలికి మార్చి 29 వరకూ విరామం ఇచ్చారు. తిరిగి ఉభయసభలు ఈనెల 30న సమావేశమవుతాయి. అదే రోజు నితీశ్ ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయనుండటం దాదాపు ఖారారైందని చెబుతున్నారు. మార్చి 16న బిహార్ నుంచి రాజ్యసభకు నితీశ్ ఎన్నికయ్యారు. మొత్తం 37 రాజ్యసభ స్థానాలకు ఖాళీ ఏర్పడగా, బిహార్, ఒడిశా, హర్యానాలోని 11 సీట్లకు మాత్రమే ఎన్నికలు జరిగాయి. తక్కిన స్థానాలకు ఎన్నికలకు ముందే పోటీలేకుండా అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాగా, జేడీయూ అధ్యక్ష పదవికి నితీశ్ కుమార్ ఈనెల 24న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నితీశ్ మినహా ఎవరూ ఈ పదవికి నామినేషన్ వేయలేదు. లోక్‌సభ ఎన్నికలకు ముందు 2023 డిసెంబర్‌లో జేడీయూ అధ్యక్ష పదవికి లలన్ సింగ్ రాజీనామా చేయడంతో అప్పటి నుంచి ఆ పదవిని నితీశ్ నిర్వహిస్తున్నారు. అయితే కేంద్రంలో ఆయనకు కీలక మంత్రి పదవి కట్టబెట్టే అవకాశం ఉంది.



## 36 ఏళ్ల తర్వాత శ్రీరామనవమి
# వేడుకలు..
### శ్రీనగర్‌లో తెరుచుకున్న రఘునాథ మందిరం

శ్రీనగర్: కశ్మీర్ లోయలో మూడున్నర దశాబ్దాల క్రితం మూతపడిన ఓ చారిత్రక హిందూ దేవాలయం తిరిగి తెరుచుకుంది. ఉగ్రవాదం కారణంగా మూతపడిన శ్రీనగర్‌లోని హబ్బాకడల్ ప్రాంతంలో ఉన్న రఘునాథ్ మందిరాన్ని రామ నవమి పర్వదినం సందర్భంగా పునఃప్రారంభించారు. 35 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత జరిగిన ఈ వేడుకల్లో కశ్మీరీ పండిట్లు, స్థానిక ముస్లింలు, పౌర, పోలీసు శాఖల అధికారులు పాల్గొని మత సామరస్యాన్ని చాటారు.

ఈ సందర్భంగా శ్రీనగర్ డిప్యూటీ కమిషనర్ అక్షయ్ లబ్రూ మాట్లాడుతూ.. "చాలా సంవత్సరాల తర్వాత ఇక్కడ రామ నవమి వేడుకలు జరుపుకుంటున్నాం. పౌర యంత్రాంగం, పోలీసులు, స్థానికులు, ఆలయ నిర్వాహకు లు అందరి సహకారంతో ఇది సాధ్యమైంది" అని తెలిపారు. ఈ నెలలో నవరాత్రి, నవ్రోజ్, ఇప్పుడు రామ నవమి.. అన్ని పండుగలనూ సామరస్యపూర్వక వాతావరణంలో జరుపుకున్నామని ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

**ఆలయ నేపథ్యం.. పునరుద్ధరణ:** జమ్మూ లోని రఘునాథ్ ఆలయం నమూనాలో1857లో మహారాజా గులాబ్ సింగ్ ఈ ఆలయాన్ని నిర్మించారు. 1990ల ప్రారంభంలో కశ్మీర్ లోయలో ఉగ్రవాదం పెరిగిపోయి, కశ్మీరీపండిట్లు భారీగా వలస వెళ్లినప్పుడు అనేక ఆలయాలతో పాటు ఈ రఘునాథ్ మందిరాన్ని కూడా మూసివేశారు. కొన్నేళ్లుగా శిథిలావస్థలో ఉన్న ఈ ఆలయ పునరుద్ధరణ పనులను



## మూడు నెలలు మాడు పగిలే
# ఎండలు

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** అప్పుడే ఎండలు మం డిపోతున్నాయి. సూర్యుడు నిప్పులు కురిపిస్తున్నాడు. సమ్మర్ సుర్రు మం టోంది. తెలుగు రాష్ట్రాలు నిప్పుల కొలిమిని తలపిస్తున్నాయి. ఉష్ణోగ్ర తలు అమాంతం పెరిగిపోయాయి. స్టార్టింగ్ లోనే ఎండల తీవ్రత ఇలా ఉంటే.. ముందు ముందు మరెలా ఉంటుందో అనే భయం ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది ఈ క్రమంలో ఏపీలో ఎండలకు సంబంధించి ప్రజలను అప్రమత్తం చేసింది ప్రభుత్వం. రానున్న మూడు నెలలు రాష్ట్రంలో తీవ్ర ఎండలు, వడగాల్పుల హెచ్చరిక జారీ చేసింది. ఈ హాట్ సమ్మర్ లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి సూచించారు. రాష్ట్రంలో ఇప్పటికే 40-42డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నా యని.. రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉందని హెచ్చరిం చారు. ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఆర్‌డబ్ల్యూఎస్, మున్సిపల్, జలవనరుల శాఖలకు సమన్వయ ఆదేశాలు జారీ చేశారు. గ్రామాల్లో పశువులకు నీటి తొట్టెలు నింపాలని ఆదేశించారు. కూలీలు ఉదయం 11లోపు పనులు ముగించాలని సూచించారు.

# ఘనంగా శ్రీరామనవమి శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాలు

## హాజరైన 'సింగిరెడ్డి' దంపతులు



**ఏఎస్ రావు నగర్, మార్చి 27, (తెలంగాణ దిశ) :** కాప్రా సర్కిల్ ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో శుక్రవారం శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. చలవ పందిళ్ళలో మేళ తాళాలు, భాజా భజంత్రీల మధ్య శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాలకు వందలాది మంది భక్తుల కోలాహలం మధ్య కన్నుల పండువగా జరిగాయి. స్థానిక పద్మశాలి టౌన్ షిప్ లో శ్రీ భావన ఋషి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ పార్కులో జరిగిన కళ్యాణ మహోత్సవానికి మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. అనంతరం జమ్మిగడ్డ జిఆర్ రెడ్డి నగర్ లో జరిగిన శ్రీ సీతారామ స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు.



జమ్మిగడ్డ బిజేఆర్ కాలనీలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయం ప్రాంగణంలో జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో సింగిరెడ్డి దంపతులు పాల్గొన్నారు. టీఎస్ ఐఐసి కాలనీ పార్కులో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కుషాయిగూడ నాగార్జున నగర్ కాలనీలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాలనీలోని హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో నిర్వహించిన శ్రీ సీత రాములవారి కల్యాణంలో పాల్గొన్నారు. దీంతో పాటు కుషాయి గూడ లోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో జరిగిన శ్రీ సీత రాములవారి కల్యాణోత్సవం లో పాల్గొన్నారు. అనంతరం శ్రీనివాస్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసో సియేషన్ కార్యాలయ ప్రాంగణంలో జరిగిన శ్రీ సీతారాముల





కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ఆయా మండపాలలో భక్తుల కు కళ్యాణం అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ నగర్ కాలనీ అధ్యక్షులు సత్యనారాయణ (నాగు), నాగార్జున నగర్ కాలనీ అధ్యక్షులు యావాపురం రవి, శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో జరిగిన వేడుకలలో తాడూరి గగన్ కుమార్, రహీం తదితరులు పాల్గొన్నారు. అనంతరం హనుమాన్ మాల దీక్షలు నెహ్రూ నగర్



వాసి పండుగ ప్రభాకర్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు.

## నాగారంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు









**నాగారం, మార్చి 27, (తెలంగాణ దిశ) :** శ్రీరామనవమి సందర్భంగా నాగారం మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాలలో శుక్రవారం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు, రాజకీయ నాయకులు భక్తులు అధిక సంఖ్యలో హాజరై కళ్యాణ మహోత్సవ వేడుకలను భక్తిశ్రద్ధలతో తిలకించారు. కాంగ్రెస్ పార్టీ నాగారం అధ్యక్షులు ముప్పు శ్రీనివాస రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, మాజీ కౌన్సిలర్లు బిజ్జా శ్రీనివాస్ గౌడ్, కౌకుట్ల అనంత రెడ్డి, బిజెపి యువ నాయకులు కౌకుట్ల రాహుల్ రెడ్డి, మెరుగు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ దమ్మాయిగూడ అధ్యక్షులు ముప్పా రామారావు, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ సామల శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ, మాజీ కౌన్సిలర్ కొత్త హేమలత శ్రీనివాస్ గౌడ్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి కన్యాకా పరమేశ్వరి ఆలయంలో అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కల్యాణోత్సవం





**కుషాయిగూడ, మార్చి 27, (తెలంగాణ దిశ):** శ్రీరామనవమి సంద ర్భంగా కుషాయిగూడ వాసవిశివానగర్ లోని వాసవి కన్యాకాపరమేశ్వరి ఆలయంలో శ్రీసీతారాముల కల్యాణోత్సవం శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది. ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మండపంలో వేద మంత్రోచ్ఛరణల నడుమ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా శ్రీసీతారాములను పల్లకిలో ఊరేగింపుగా మండపానికి తీసుకొచ్చారు.

శుక్రవారం ఉదయం స్వామివారి కల్యాణ ఘట్టం మొదలైంది. అభిజిత్ లగ్నంలో సీతారామయ్యల శిరస్సుపై ఆలయ అర్చకులు జీలకర్ర, బెల్లం పెట్టారు.ఆపై సీతమ్మ మెడలో రామయ్య మాంగళ్యధారణ చేశారు. అనంతరం తలంబ్రాల వేడుక నిర్వహించారు. ఆలయ అర్చకులు ఇతర కార్యక్రమాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ద్వారకాపురి కాలనీ ప్రెసిడెంట్ శివ శంకర్ రెడ్డి, ఆలయ చైర్మన్ అశోక్ గుప్తా, అర్చకులు రవి స్థానికులు పాల్గొన్నారు.

## సోలిస్ ఐ హాస్పిటల్, తులసమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చలి వేంద్రాలు ఏర్పాటు







**ఏఎస్ రావునగర్, మార్చి 27, (తెలంగాణ దిశ) :** ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా శ్రీరామ నవమి సందర్భంగా సోలిస్ ఐ హాస్పిటల్, తులసమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి భక్తులకు సేవలు అందించారు. చైర్మన్ నందనంపాటి రాము ఆధ్వర్యంలో మజ్జిగతో పంపిణీ చలి వేంద్రాలను రాధిక చౌరస్తా, ఈసీఐఎల్ ప్రాంతాల్లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, డాక్టర్ ఏఎస్ రావునగర్ డివిజన్ అధ్యక్షులు కాసం మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పెద్దాపురం కుమారస్వామి పాల్గొన్నారు. అలాగే కుషాయిగూడ పోలీస్ స్టేషన్ సీఐ శ్రీ ఎల్. భాస్కర్ రెడ్డి, ట్రాఫిక్ సీఐ రుద్రవీర్ కుమార్,ఎస్సైలు సాయిలు, సతీష్ గారు హాజరయ్యారు. ఇంకా సోలిస్ హాస్పిటల్ సిబ్బంది మహేష్, భాస్కర్, విజయలక్ష్మి, గజేందర్ రెడ్డి, మోహన్, ముకేష్, ఆంజనేయులు, శ్రీకాంత్, సనల్, విజేందర్ రెడ్డి, రాము, బాలరాజు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భక్తులకు చల్లని మజ్జిగ పంపిణీ చేసి సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల స్థానికులు అభినందనలు తెలిపారు.

## కాప్రాలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ ఆలయంలో ఘనంగా శ్రీ రామనవమి



**కాప్రా, మార్చి 27, (తెలంగాణ దిశ) :** కాప్రాలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ ఆలయంలో శ్రీ రామనవమి సందర్భంగా నిర్వహించిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవానికి కాంగ్రెస్ ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జీ మందుముల పరమేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. శ్రీలక్ష్మీ చెన్నకేశవ ఆలయ అభివృద్ధి ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు.

ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ పొట్టు బాబురావు, ధర్మకర్తలు పడమటి మల్లారెడ్డి, ఓర్ల శ్రీధర్ రెడ్డి, పబ్బతి నరేందర్ గౌడ్, ఉప్పల వినోద్ కుమార్, జి. సత్యనారాయణలను ఆయన అభినందించారు. కాప్రా పరిసర కాలనీల ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించడంతో పాటు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో కుషాయిగూడ సర్కిల్ ఇన్ స్పెక్టర్ భాస్కర్ రెడ్డి, ఎస్సై వెంకన్న, ఆలయ ఈఓ శ్రీ కృష్ణమాచార్యులు, మాజీ కార్పొరేటర్లు ధనపాల్ రెడ్డి, పజ్జూరి పావని మణిపాల్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొత్త అంజిరెడ్డి, మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ విఠల్ నాయక్, ఏఎంసీ డైరెక్టర్ పూర్ణయాదవ్, మాజీ డైరెక్టర్ కొబ్బనూరి నాగరాజు, మాజీ కౌన్సిలర్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకం తగ్గింపు అభినందనీయం - మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్



**మల్కాజిగిరి, మార్చి 27, (తెలంగాణ దిశ) :** దేశ ప్రజలకు శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలియజేస్తూ కేంద్ర ప్రభుత్వం పెట్రోల్‌పై ఉన్న ప్రత్యేక ఎక్సైజ్ సుంకాన్ని లీటర్‌కు రూ.13 నుంచి రూ.3కు (రూ.10 తగ్గిస్తూ), డీజిల్‌పై రూ.10 పూర్తిగా తొలగించడం అభినందనీయమని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పేర్కొన్నారు. ఈ నిర్ణయం వల్ల సామాన్య ప్రజలకు నిత్యావసరాల ధరలు తగ్గి గణనీయమైన ఊరట లభిస్తుందని ఆయన అన్నారు. అదే విధంగా దేశీయ విమాన రంగాన్ని కాపాడటానికి వాడే ఇంధనంపై పన్నును పూర్తిగా తొలగించడం సంతోషకరమని తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం రామరాజ్యం దిశగా పయనిస్తోందని ఈటల రాజేందర్ అభిప్రాయ పడ్డారు. శ్రీరామ నవమి రోజున ఈ నిర్ణయం తీసుకోవడం మరింత ప్రత్యేకతను సంతరించుకుందని పేర్కొన్నారు.

అలాగే రాష్ట్ర ప్రభుత్వాలు కూడా కేంద్రం బాటలో పన్నులు తగ్గించి సామాన్య ప్రజలకు మేలు కలుగచేయాలని కోరారు. ఈ నేపథ్యంలో బస్సు చార్జీలను కూడా తగ్గించే దిశగా తగిన నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.

## హిందూ ఏక్తా యూత్ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం





**కాప్రా, మార్చి27, (తెలంగాణ దిశ) :** ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని కాప్రా డివిజన్ సైనిక్‌పురిలో హిందూ ఏక్తా యూత్ ఆధ్వర్యంలో శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని హిందూ ఏక్తా యూత్ సభ్యులు ఎస్. విభాకరన్ (బాబీ), బీజేపీ యువ నాయకుడు మహేష్, సత్తా శివ తదితరుల ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమానికి స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై శ్రీ సీతారాముల కళ్యాణాన్ని వీక్షించి ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందారు. అనంతరం శ్రీరామ నవమి సందర్భంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించి, భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు. కార్యక్రమం భక్తి పరవశంలో విజయవంతంగా ముగిసింది.

## శ్రీ సీతారాములు లోకానికి ఆదర్శం



**కుషాయిగూడ, మార్చి 27, (తెలంగాణ దిశ) :** కుషాయిగూడలోని శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ భక్తులతో కలిసి ఆనంద భరిత వాతావరణంలో శ్రీ సీతారాముల దివ్య కళ్యాణాన్ని దర్శించుకున్నారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ సీతారాముల దివ్య ఆశీస్సులు సమస్త భక్తులపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఐశ్వర్యంతో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ మహోత్సవంలో ఆయన అర్చకులు లక్ష్మణా చార్యులు, రమణా చార్యులు, వేణు గోపాలా చార్యులు, నారాయణ చార్యులు, ఆలయ ఈఓ వీరేశం, చైర్మన్ వుప్పల యాదగిరి రెడ్డి, ఫౌండర్ మెంబర్లు పల్లె శ్రీకాంత్ రెడ్డి, పల్లె సుధాకర్ రెడ్డి, సంకూరి శ్రీనివాస్ గౌడ్, సింగిరెడ్డి ధనపాల్ రెడ్డి, నాగిళ్ళ బాలిరెడ్డి, రాఘవ రెడ్డి, లక్ష్మీ నారాయణ, స్థానిక





భక్తులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని మరింత భక్తి రసమయంగా మార్చారు.

# సంపాదకీయం

## పరస్పర విమర్శలతో ఒరిగేదేమిటి..?

తెలంగాణ రాజకీయాలు గమ్మత్తుగా సాగుతున్నాయి. కెసిఆర్ విమర్శలు, సిఎం రేవంత్ ప్రతి విమర్శలు జుగుప్సాకరంగా ఉన్నాయి. పరస్పర విమర్శలతో ప్రజలకు ఒరిగేదేమీ లేదు. రెండేళ్లు దాటినా కెసిఆర్, బిఆర్ఎస్ అవినీతి విచారణలు, చర్యల్లో ఒక్క అడుగు కూడా పడలేదు. విచారణల పేరుతో కాలయాపన తప్ప మరోటి కానరావడం లేదు. ఏతావాతా రాజకీయ నాయకుల అవినీతిని పరస్పరం భరించే ఒప్పందాలు జరిగాయా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. మొత్తానికి విభజన తరవాత తెలంగాణ దగా పడ్డదన్నది నిజం. అన్నింటికి మించి తెలంగాణ వ్యవహారాలను ప్రజలనుంచి దూరం చేసి మూడు పార్టీలు ఆటలాడుతు న్నాయి. కాంగ్రెస్ మీద బిఆర్ఎస్, బిఆర్ఎస్ మీద కాంగ్రెస్, ఈ రెండింటిపై బిజెపిలు విమర్శలు చేసుకోవడం పరిపటిగా మారింది. ప్రజలకు మంచి చేద్దామన్న ఆలోచన ఒక్కరికీ లేదు. రాష్ట్రాన్ని అప్పులకుప్ప చేసి, మళ్లీమళ్లీ అప్పులు చేస్తున్నారు. అవసరం లేని ఖర్చులనే ప్రస్తావిస్తున్నారు. రాజకీయంగా తామే బలంగా ఉండాలని, తామే పాలించాలన్న ఆలోచన తప్ప మరోటి కానరావడం లేదు. కెసిఆర్ హయాంలో జరిగిన అప్పుల గురించి కెసిఆర్ కూడా మాట్లాడడం లేదు. జరిగిన తప్పులు, అప్పులకు ఎవ్వరు కూడా బాధ్యత వహించడం లేదు. ఇదంతా ప్రజల ఖర్మకు వదిలేశారు. ఇకపోతే కెసిఆర్ తనయ ఇప్పుడు స్వతంత్రంగా రాజకీయాలు చేస్తున్నారు. బిఆర్ఎస్ బహిష్కరించాక ఆమెకు ఇప్పుడి ప్పుడే జ్ఞానోదయం అవుతోంది. పదేళ్ల పాలనా కాలంలో తాను నిమిత్త మాత్రురాలినని అంటున్నారు. అన్నింటికి మంచి ఆమె ఎక్కడికి వెళ్లినా సమస్యలు స్వాగతిస్తున్నాయి. ఆమె ఇవన్నీ చూసి ఆశ్చర్యంతో పాటు క్షమాపణలు చెబుతున్నారు. తనతండ్రి పదేళ్ల కాలంలో బంగారు తెలంగాణ అన్నది జరగలేదని, గుర్తిస్తున్నందుకు ప్రజలకు కూడా తెలిసి వస్తోంది. పదేళ్ల పాలనో కెసిఆర్ తెలంగాణను ఆగం చేశారని, దోపిడీ చేశారని, ఎక్కడా అభివృద్ధి జరగలేదని కవిత పర్యటనల ద్వారా నిత్యం తెలుసుకుంటున్నాం. ఆనాడు నాకు ఎలాంటి అధికారం లేదని, ఒక్క టీచర్‌ను కూడాబదిలీ చేయించుకునే అవకాశం రాలేదని వలపోస్తున్నారు. బీఆర్ఎస్ నేతలపై ఆరోపణలు, ప్రత్యారోపణలతో ఆమె ఇప్పుడు ఒక సంచలన నాయకురాలిగా మారారు. అయితే ఆమె ఆరోపణలు, విమర్శలు తండ్రి పార్టీని మరింతగా దెబ్బతీస్తా యన్నది నిజం. అధికార కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా మారుతాయన్నది కూడా అంతే నిజం. కాళేశ్వరం నుంచి కూకట్‌పల్లి భూకబ్జాల దాకా తీవ్ర ఆరోపణలు చేస్తూ ఆమె ఒక సంచలన నాయకురాలిగా మారి పోయారు. బిఆర్ఎస్‌లో ఉన్న మంత్రులు, ఎమ్మెల్యేల భూదందాలు, అక్రమాలపై విరుచుకు పడుతున్న తీరుతో ఆమె ప్రజల్లో మళ్లీ కొంత సానుభూతిని పొందే ప్రయత్నాల్లో సాగుతున్నారు. అయితే లిక్కర్ స్కామ్‌తో కవిత పొలిటికల్ కెరీర్‌కు కాస్త ఇబ్బంది ఏర్పడింది. అప్పటికే కేసీఆర్ పదేండ్ల పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడింది. ఇలా ఎవరికి వారు స్వార్థ రాజకీయాలకు తెలంగాణను బలి తీసుకున్నారు. అందుకేనేమో ఇప్పుడు కవిత వ్యాఖ్యలు సంచలనం కలిగిస్తున్నాయి. మొదటి నుంచి కూడా పార్టీలో తనకు ప్రాధాన్యమిచ్చేవారు కాదని కవిత చెపుతోంది. ఎంపీగా ఉన్నపుడు తనను నిజామాబాద్‌కు మాత్రమే పరిమితం చేశారని చెపుతోంది. నేటి కాలంలో వారసత్వాలు లేని రాజకీయాలు నడవడం లేదు. కెసిఆర్ కూడా అందుకు అతీతుడు కాడని నిరూపించుకున్నారు. బీజేపీ, కమ్యూనిస్టులు మాత్రమే ఇందుకు భిన్నంగా ఉంటారు. కిందిస్థాయిలో ఆ పార్టీ నేతల వారసలు కూడా ఇప్పుడిప్పుడు మెల్లగా బయటకు వస్తున్నారు. భారతదేశంలో ఏ పార్టీ వారసత్వ రాజకీయాలకు అతీతం కాదు. కాకపోతే, ఒకే కుటుంబంలో కొడుకు, కూతురు, మేనల్లుడిని ప్రత్యక్ష రాజకీయాల్లోకి తీసుకుని వచ్చారు. తన బందు గణాన్ని కూడా తెచ్చి పెట్టుకున్నారు. తన కులం వారికి అగ్ర తాంబూలంఇచ్చారు. ఎక్కడెక్కడో ఉన్న వారిని ముందువరసలో పెట్టారు. ఇలా మొత్తం ఒకే కులం వారు గత పదేళ్లపాటు డామినేషన్ చేశారు. ఇప్పుడు అదే దెబ్బకొట్టింది. అదే అధికారాన్ని దూరం చేసింది. చివరకు కెసిఆర్‌కు వారసుల నుంచే సమస్యలు ఎదురవుతున్నాయి. కేసీఆర్ అడ్డదిడ్డంగా సంపాదించినర సంపదలో వాటా వివాదం కారణంగానే కవితను బయటకు పంపారని అంటున్నారు. సిఎం రేవంత్ రెడ్డి అయితే పదేపదే ఇదే చెబుతున్నారు. గత ఎన్నికల్లో నిజామాబాద్ నుంచి తమ పార్టీవారే తనను కావాలని ఓడించారని ఇప్పుడు కవిత చెపుతోంది. మంచి వక్తగా పేరున్న కవిత బాగా సంపాదించారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. తనకేమీ తెలియదని ఇప్పుడు చెబుతున్నా క్షేత్రస్థాయిలో ఆమెను దగ్గరగా చూసిన వారు మాత్రం నిజమేమిటో తెలుసుకోగలరు. లిక్కర్ కేసు ద్వారా ప్రతిష్ట దెబ్బతిన్నదన్నది నిజం. తిరిగి పరువు కాపాడుకోవాలనే ఆరాటం కవితలో బాగా కనిపిస్తోంది. అందుకే జాగృతి జనంబాట పట్టారు. రాజకీయాల్లో అపవాదుకు గురైనపుడు, కుటుంబం దూరం పెడుతున్నపుడు, తనకు మిగిలింది రాజకీయ మార్గమే అని కవిత భావించి ఉంటుంది. ఆమె చేపట్టిన తిరుగుబాటు రాజకీయం తండ్రి పార్టీని దెబ్తీస్తుందని తెలిసినా , తన రాజకీయ ఎజెండా కోసం ఆమె దేనినీ లెక్క చేయడం లేదని కనిపిస్తోంది. కాళేశ్వరంలో జరిగిన అవినీతికి హరీశ్‌రావే కారణంగా ఆమె చేసిన విమర్శలు సంచలనంగా మారాయి. ఎవ్వరినీ వదలకుండా అవినీతి ఆరోపణలు చేస్తున్నారు. తాను మాత్రం కడిగిన ముత్యం అని చెప్పుకునే ప్రయత్నం కూడా చేస్తున్నారు. కెసిఆర్ కూతురుగా రాజకీయాల్లోకి వచ్చిన కవిత ఇప్పుడు తనకుతానుగా రాజకీయంగా నిలదొక్కుకునే ప్రయత్నంలో ఉన్నారు. ఆమె ఏమేరకు విజయం సాధిస్తారన్న చూడాలి. అయితే తెలంగాణ వేదికగా రాజకీయ పార్టీలు విన్యాసం చేస్తున్నాయి. తెలంగాణ విడివడ్డ తరవాత కూడా పెద్దగా ఆశించిన ప్రయోజనం మాత్రం నెరవేరలేదు. రాజకీయాలు వారి సౌలభ్యం కోసం మారాయి. ప్రజలు మాత్రం పావులుగా మారారు. ఈ తరహా రాజకీయాలను దూరం చేయాలంటే ప్రజలు చైతన్యం కావాలి. దగుల్బాజీ రాజకీయాలను దునుమాడాలి.

## ఏఎస్ రావునగర్ లో ఘనంగా శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాలు




**ఏఎస్ రావునగర్, మార్చి 27, (తెలంగాణ దిశ):** శ్రీ రామ నవమి సందర్భంగా ఏఎస్ రావునగర్ డివిజన్ పరిధిలోని పలు ఆలయాలు, మండపాలలో శుక్రవారం జరిగిన శ్రీ సీతారాముల వారి కల్యాణ మహోత్సవాలను ఏఎస్ రావునగర్ మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావనిరెడ్డి తిలకించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. డివిజన్ పరిధిలోని సహస్ర లింగేశ్వర స్వామి ఆలయం, డిఏఈ కాలనీ ఆంజనేయస్వామి ఆలయం, టిఎస్ఐఐసి కాలనీ, శివసాయినగర్ ముత్యాలమ్మ ఆలయం, నెహ్రూనగర్ తుల్జా భవాని దేవాలయం, జీఆర్ రెడ్డి నగర్ కాలనీ, ల్యాండ్ మార్క్ అపార్ట్ మెంట్, న్యూ శ్రీనివాస్ నగర్ కాలనీ, భవానీనగర్ కాలనీ, పద్మశాలి టౌన్ షిప్, ఆదర్శనగర్ కాలనీ, కుషాయిగూడ శివాంజనేయ స్వామి ఆలయం, కాప్రా చెన్నకేశవ ఆలయాలను సందర్శించి స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు.



## అశోక్ నగర్‌లో ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం

**హెచ్‌బి కాలనీ, మార్చి 27, (తెలంగాణ దిశ):** హెచ్‌బి కాలనీ డివిజన్ పరిధిలోని అశోక్ నగర్‌లో శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ సీతారాముల వివాహ మహోత్సవాన్ని శుక్రవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆయనతో పాటు డిసిసి మాజీ ఉపాధ్యక్షులు మొసలి శ్రీనివాస్ రెడ్డి, జోష్,బాలకృష్ణ, శేఖర్ గౌడ్,శివ తదితరులు కూడా పాల్గొన్నారు. స్థానిక భక్తులుపెద్ద సంఖ్యలో హాజరై కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండువగా వీక్షించారు. భక్తి పరవశంలో పూజలు నిర్వహించారు. కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.


## పద్మశాలి టౌన్ షిప్ లో అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల వారి కల్యాణ మహోత్సవం





**ఏఎస్ రావునగర్, మార్చి 27, (తెలంగాణ దిశ) :** శ్రీ రామ నవమి సంధర్బంగా ఏఎస్ రావునగర్ డివిజన్ పరిధిలోని పద్మశాలి టౌన్ షిప్‌లోని శ్రీ శివ మార్కండేయ దేవాలయ ప్రాంగణంలో పద్మశాలి టౌన్ షిప్ గ్రూప్అఫ్ టెంపుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల వారి కల్యాణ మహోత్సవ వేడుకను శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ట్రస్ట్ చైర్మన్ సీత ఆంజనేయులు దంపతులతో పాటు ట్రస్ట్ సభ్యులచే కళ్యాణమహోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించా రు. కాలనీ వాసులు కల్యాణ మహోత్సవంలో భక్తిశ్రద్ధలతో అధికసంఖ్య లో పాల్గొన్నా రు. కళ్యాణంఅనంతరం నక్షత్ర నాట్య మండలి వారి బాలికలచే అద్భుతమైన నృత్య ప్రదర్శన నిర్వహించారు. నృత్యం చేసిన బాలికలకు పద్మశాలి టౌన్ షిప్ గ్రూప్ అఫ్ టెంపుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో బహుమతులను ప్రదానం చేశారు.అలాగే కల్యాణానికి హాజరైన మహిళలను ఘనంగా సన్మానించారు. కల్యాణానికి విచ్చేసిన వారందరికి అతిధి సత్కారంతో పాటు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవానికి హాజరైన భక్తులందరికీ టెంపుల్ ట్రస్ట్ తరపున సీత ఆంజనేయులు కృతజ్ఞతలు తెలిపారు.

## బాచుపల్లిలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు




**కుత్బుల్లాపూర్, మార్చి 27, (తెలంగాణ దిశ):** నిజాంపేట్ సర్కిల్ బాచుపల్లి పరిధిలోని ఐడిపిఎల్ కాలనీ, ప్రగతి నగర్ శ్రీకల్ప కాలనీలో శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. భక్తులు భారీ సంఖ్యలో హాజరై ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొని శ్రీరాముల ఆశీస్సులు పొందారు. కార్యక్రమం అంతా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ వేడుకలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మల్కాజిగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా రత్నయ్య ఎన్నిక




**కుషాయిగూడ, మార్చి 26,(తెలంగాణ దిశ):** మల్కాజిగిరి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ 2026--27 సంవత్సరానికి ఎన్నికలు విజయవంతంగా పూర్తయ్యాయి. ఎగ్జిక్యూటివ్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికల తుది ఫలితాలను ఎన్నికల అధికారులు అధికారికంగా ప్రకటించారు. అధ్యక్ష పదవికి జరిగిన పోటీలో టి. రత్నయ్య 421 ఓట్లతో విజయం సాధించారు. మాజీ అధ్యక్షుడు అమరేందర్ 390 ఓట్లు సాధించారు. ఉపాధ్యక్ష పదవికి హరి కృష్ణ 252 ఓట్లతో గెలుపొందారు. మహిళా ఉపాధ్యక్ష పదవిలో ప్రసన్న 549 ఓట్లతో ఘన విజయం సాధించారు. జనరల్ సెక్రటరీగా దుర్గ ప్రసాద్ 302 ఓట్లతో ఎన్నిక కాగా, జాయింట్ సెక్రటరీగా రవి శంకర్ 335 ఓట్లతో గెలుపొందారు. మహిళా జాయింట్ సెక్రటరీగా జలజ 436 ఓట్లతో విజయం సాధించారు. కోశాధికారిగా పుణ్యరాజు 402 ఓట్లతో ఎన్నికయ్యారు. లైబ్రరీ సెక్రటరీగా సాయినాథ్ గౌడ్ 268 ఓట్లతో గెలుపొందగా, స్పోర్ట్స్, కల్చరల్ సెక్రటరీగా పవన్ కుమార్ బిఎన్ 411 ఓట్లతో విజయం సాధించారు.
లేడీ రిప్రెజెంటేటివ్‌గా సుజాత 367 ఓట్లతో ఎన్నికయ్యారు. సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా నవనీత 436 ఓట్లతో గెలుపొందారు. ఎగ్జిక్యూటివ్ మెంబర్లలో బద్రీనాథ్ (406 ఓట్లు), రాకేష్ ఎన్ (383 ఓట్లు), నరేందర్ (367 ఓట్లు), నరేష్ (356 ఓట్లు) గెలుపొందగా, మహిళా ఎగ్జిక్యూటివ్ మెంబర్లలో శోభా రాణి (464 ఓట్లు), విమల (398 ఓట్లు) విజయం సాధించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులను న్యాయవాదులు అభినందించారు. బార్ అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

## మారుతి నగర్ కాలనీలోని ఘనంగా సీతారాముల కళ్యాణం



**ఏఎస్ రావునగర్, మార్చి 27, (తెలంగాణ దిశ) :** ఏఎస్ రావునగర్ డివిజన్ పరిధిలోని మారుతి నగర్ కాలనీలోని సాయిబాబా ఆలయంలో సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. భక్తి శ్రద్ధల మధ్య జరిగిన ఈ పవిత్ర కార్యక్రమం కాలనీ వాసులందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో సాయిబాబా దేవాలయ కమిటీ సభ్యులు రాధాకృష్ణ, అంజనేయులు, నర్సింహ రెడ్డి, శ్రావణ్, ఆర్. రవి, చంటి పాల్గొన్నారు. కాలనీ అధ్యక్షుడు చంద్రారెడ్డి, కార్యదర్శి వై. సుధాకర్, ఉపాధ్యక్షుడు ఎం.ఏకనాథ్‌తో పాటు ఇతర కమిటీ సభ్యులు కూడా హాజరై కార్యక్రమాన్నివిజయవంతం చేశారు. అలాగేకమిటీ సభ్యులు కృష్ణ రెడ్డి, ఏడుకొండలు,వెంకట్, నారాయణ, హరిబాబు కూడా పాల్గొన్నారు.పెద్ద సంఖ్యలో కాలనీ వాసులు హాజరైభక్తి భావంతో పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు.

## మల్లాపూర్ లో ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలు



**మల్లాపూర్, మార్చి 27, (తెలంగాణ దిశ) :** శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా మల్లాపూర్, శక్తిసాయి నగర్ డివిజన్ల పరిధిలోని పలు ఆలయాలు మంటపాలలో శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జీ మందుముల పరమేశ్వర్ రెడ్డి తో కలిసి కాంగ్రెస్ గ్రేటర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా దేవస్థానాలు, మండపాలలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ గణేశ్ సాయిబాబా దత్తాత్రేయ స్వామి దేవస్థానం, గ్రీన్ హిల్స్ కాలనీ, శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానం, ఓల్డ్ మల్లాపూర్, దత్తాత్రేయ నగర్ కాలనీ, చాణక్యపురి కాలనీ, గోకుల్ నగర్ కాలనీ, సూర్య నగర్ కాలనీ, శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవస్థానం, కేఎల్ రెడ్డి నగర్ కాలనీ, నందీశ్వరాలయం, నాగలక్ష్మి నగర్ ఫేజ్-2 లలో జరిగిన శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ శ్రీరామనవమి వంటి పండుగలు సమాజంలో ఐక్యత, భక్తి, సాంప్రదాయాల పట్ల గౌరవాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. అలాగే శ్రీరామచంద్రుడి ఆశీస్సులతో ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యం, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజలు, భక్తులు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం




**కీసర, మార్చి 27, (తెలంగాణ దిశ) :** శ్రీరామనవమి సందర్భంగా శ్రీశ్రీశ్రీ చీర్యాల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. ఆలయ ఫౌండర్, చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా లక్ష్మీనరసింహస్వామి వారి అవతారంలో నిర్వహించిన ఈ మహోత్సవంలో ధర్మకర్త శ్రీహరి, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం అంతా ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడుతూ, సీతారాముల కల్యాణాన్ని దర్శించుకున్న భక్తులు ఆనందభరితులయ్యారు.



# విన్నంతలో ఎన్ని వింతలో..



సంగీతం కాలక్షేపానికి సాధనం కాదు. శ్రావ్యమైన సంగీతం ఓ థెరపీ. మనసును ప్రశాంతంగా ఉంచే సాధనం ఇది. సంగీతానికి రోగాలను నయం చేసే శక్తి ఉందని పలు పరిశోధనల్లో తేలింది. చక్కటి పాటలు, మ్యూజిక్ వినడం వల్ల రక్త ప్రసరణ సజావుగా సాగుతుందనీ, ఊపిరితిత్తులు లయబద్ధంగా పనిచేస్తాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అమృతగానం వింటూ ఆదమరిస్తే.. మానసిక ఆందోళనలు తోకముడుస్తాయని అంటున్నారు. ఒత్తిడి నుంచి ఉపశమనానికి సంగీతాన్ని మించిన మార్గం లేదు. అయితే, మానసిక ఒత్తిడికి గురైనప్పుడు పాటలు కాకుండా.. వాద్య సంగీతం వింటే మరింత మేలు కలుగుతుందట. ఉదయం కోడి కూసే వేళకు తోడిరాగం ఆస్వాదించండి.. తక్షణ ఉపశమనం లభించడం ఖాయం.

పాటలు వింటూ వ్యాయామం చేయడం వల్ల ఎక్కువ ఫలితం లభిస్తుంది. బరువు తగ్గాలని భావించేవారు సంగీతం వింటూ వ్యాయామం చేస్తే ఫలితాలు బాగుంటాయట. మనలో మరింత ఉత్సాహం పెరుగుతుంది. మానసికంగా, శారీరకంగా కూడా ఉల్లాసంగా ఉండవచ్చు. ఒళ్లు నొప్పులు తగ్గించడంలోనూ సంగీతం గుణం చూపిస్తుందని ఎన్నో పరిశోధనల్లో తేలింది. అందుకే కొందరికి సర్జరీ సమయంలో, ఆ తర్వాత కూడా మంచి సంగీతం వినమని డాక్టర్లు చెబుతారు. గాయాలపాలైనప్పుడు రోజూ సంగీతం వినడం వల్ల నొప్పి నుంచి త్వరగా ఉపశమనం లభిస్తుంది. పిల్లల మెదడు ఎదుగుదలకూ సంగీతం తోడ్పడుతుంది. జోల పాటలు, రైమ్స్ వంటివి పిల్లల్లో ఐక్యూ స్థాయిని పెంచుతాయి. పాటలు వింటూ పెరిగే పిల్లలు, మిగతా వారితో పోల్చితే మరిన్ని తెలివితేటలు కలిగి ఉంటారని వైద్యులు చెబుతున్నారు. మహిళలు గర్భంతో ఉన్నప్పుడు మంచి సంగీతం వినడం వల్ల వారి కడుపులోని బిడ్డ కదలికల్లో మార్పు వస్తుందట. నెలలు నిండకుండా పుట్టిన పిల్లల్లోనూ ఆరోగ్యం మెరుగయ్యేందుకు సంగీతం సాయపడుతుంది. ఎన్నో మానసిక వ్యాధుల చికిత్సలో సంగీతం ఉపయోగపడుతుంది. అల్జీమర్స్ సమస్య ఉన్న వారు సంగీతం వింటే మతి మరుపును అధిగమించవచ్చు. ఆటిజంతో బాధపడుతున్న వారికి మ్యూజిక్ థెరపీ వల్ల వారి కమ్యూనికేషన్ స్కిల్స్ పెరుగుతాయి. డిప్రెషన్, ఆత్రుత, కోపం, భయం వంటి వాటిని తగ్గించే శక్తి సంగీతానికి ఉంది.

# అశ్వగంధ.. ఓ అద్భుతమైన మూలిక..

### ఇది అందించే ప్రయోజనాలు అమోఘం..

ఆయుర్వేదంలో అనేక రకాల మూలికలు ఉన్నాయి. అవి అనేక ఔషధ విలువలను కలిగి ఉంటాయి. అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తాయి. వాటిల్లో అశ్వగంధ కూడా ఒకటి. దీని పేరు మీరు వినే ఉంటారు. అశ్వగంధనే ఇండియన్ జిన్సెంగ్ అని, వింటర్ చెర్రీ అని కూడా పిలుస్తారు. ఇది మనకు మార్కెట్‌లో ఎక్కువగా పొడి రూపంలో లభిస్తుంది. అశ్వగంధకు చెందిన వేర్లను పొడిగా తయారు చేసి మనకు విక్రయిస్తారు. దీన్ని రాత్రి పూట పాలలో కలిపి తాగాల్సి ఉంటుంది. అశ్వగంధ చూర్ణాన్ని రోజూ తీసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని ఆయుర్వేద వైద్య నిపుణులు చెబుతున్నారు. అనేక వ్యాధులను నయం చేసే శక్తి అశ్వగంధకు ఉందని వారు అంటున్నారు. అశ్వగంధ మనకు అనేక అద్భుతమైన లాభాలను అందిస్తుందని వారు చెబుతున్నారు. అశ్వగంధ ఒత్తిడి హార్మోన్లను తగ్గిస్తుంది. దీంతో ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. నేటి తరుణంలో చాలా మంది నిత్యం ఒత్తిడి, ఆందోళనను ఎదుర్కొంటున్నారు. అలాంటి వారు అశ్వగంధను వాడుతుంటే ప్రయోజనం ఉంటుంది. ఈ పొడిని తీసుకుంటే మైండ్ రిలాక్స్ అయి నిద్ర కూడా చక్కగా పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి తగ్గుతుంది. అశ్వగంధ పొడిని తీసుకోవడం వల్ల శరీరం ఉత్సాహంగా మారుతుంది. యాక్టివ్‌గా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. బద్ధకం పోతుంది. నీరసం,అలసట తగ్గుతాయి. ముఖ్యంగా రాత్రి పూట దీన్ని తీసుకుంటే మరుసటి రోజు మొత్తం ఉత్సాహంగా ఉంటారు.పురుషుల శృంగార సామర్థ్యానికి.. శారీరక శ్రమ లేదా వ్యాయామం చేసేవారు కండరాల నొప్పుల బారిన పడుతుంటారు. అలాంటి వారు అశ్వగంధ చూర్ణాన్ని పాలతో కలిపి తీసుకుంటే ఆయా నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. తిరిగి పనిచేసేందుకు కావల్సిన శక్తి శరీరానికి లభిస్తుంది. కండరాలు నిర్మాణమవుతాయి. దేహం చక్కని ఆకృతిని పొందుతుంది. అశ్వగంధను తీసుకోవడం వల్ల ఊపిరితిత్తులు ఆక్సిజన్‌ను మరింత ఎక్కువగా శోషించుకుంటాయి. దీంతో ఊపిరి తిత్తుల



సామర్థ్యం సైతం పెరుగుతుంది. గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫం పోతుంది. దగ్గు,జలుబు వంటి శ్వాసకోశ సమస్యలు రాకుండా చూసుకోవచ్చు. అశ్వగంధ పురుషుల్లో శృంగార సామర్థ్యాన్ని పెంచుతుంది. ఇది వారి జననావయవాలకు రక్త సరఫరా జరిగేలా చూస్తుంది. దీంతో శృంగారంపై ఆసక్తి పెరుగుతుంది. వీర్యం వృద్ధి చెందుతుంది. సంతానం కలిగే అవకాశాలు మెరుగు పడతాయి మతిమరుపు తగ్గుతుంది. అశ్వగంధ యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటుంది.అందువల్ల ఈపొడినితీసుకుంటే శరీరంలోని వాపులు, నొప్పు లు తగ్గుతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ నుంచి ఉపశమనం లభిస్తుంది. డయాబెటిస్ ఉన్నవారికి కూడా అశ్వగంధ మేలు చేస్తుంది. దీన్ని తీసుకుంటే షుగర్ లెవల్స్ తగ్గుతాయి. అశ్వగంధ పొడి ఇమ్యూనిటీ పవర్‌నుపెంచుతుంది. దీని వల్ల సీజనల్ గా వచ్చే దగ్గు, జలుబు వంటి సమస్యలకు చెక్ పెట్టవచ్చు. ఇలా మనకు అశ్వగంధ అనేక ప్రయోజనాలను అందిస్తుంది. అయితే దీన్ని తీసుకునే ముందు డాక్టర్ సలహాను పాటించాలి. కొందరికి ఇది పడకపోవచ్చు. కనుక డాక్టర్ సలహా మేరకు దీన్ని వాడుకుంటే మంచి ఫలితాలను రాబట్టవచ్చు.



## సీజనల్ వ్యాధుల నుంచి ఉపశమనం పొందాలంటే..

# ఈ ఆకుల జ్యూస్‌ను తీసుకోవాల్సిందే..!

ప్రతి ఏడాది లాగా కాకుండా ఈసారి కాస్త ముందుగానే వర్షాకాలం సీజన్ వచ్చింది. ప్రతి ఏడాది జూన్ 3వ వారంలో ఈ సీజన్ మొదలవుతుంది. కానీ మే నెల చివరి వారంలోనే అనూహ్యంగా నైరుతి రుతు పవనాలు ప్రవేశించాయి. దీంతో వాతావరణం చల్లబడింది. వేసవి తాపం నుంచి ఉపశనం లభించింది. అయితే అంతా బాగానే ఉంటుంది కానీ సీజన్ మారినప్పుడు దగ్గు, జలుబు, జ్వరం అందరినీ ఇబ్బందులకు గురి చేస్తుంటాయి. ఈ సీజన్‌లో దోమలు విజృంభిస్తాయి. దీంతో డెంగీ, మలేరియా వంటి విష జ్వరాలు కూడా ప్రబలుతుంటాయి. అయితే ఈ సీజన్ లో మన ఆరోగ్యం సురక్షితంగా ఉండాలంటే ఇమ్యూనిటీ పవర్‌ను పెంచుకోవాల్సి ఉంటుంది. దీంతో రోగాలు, ఇన్‌ఫెక్షన్లు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. ఇమ్యూనిటీ పవర్ పెరగాలంటే అందుకు బొప్పాయి ఆకులు ఎంతగానో ఉపయోగపడతాయి.

జీర్ణ సమస్యలకు..: బొప్పాయి ఆకుల పేరు చెప్పగానే అందరికీ డెంగీ జ్వరానికి సంబంధించిన ప్లేట్‌లెట్ల విషయమే గుర్తుకు వస్తుంది. డెంగీ వచ్చిన వారిలో ప్లేట్‌లెట్ల సంఖ్య తగ్గుతుంది. దీంతో బొప్పాయి ఆకుల రసం సేవించాలని వైద్యులు సూచిస్తుంటారు. దీంతో ప్లేట్‌లెట్ల సంఖ్య పెరిగి త్వరగా జ్వరం నుంచి కోలుకుంటారు. అయితే బొప్పాయి ఆకులు కేవలం ఇందుకే కాదు, ఇంకా అనేక రకాల అనారోగ్య సమస్యలకు ఔషధంగా పనిచేస్తాయి. బొప్పాయి ఆకుల జ్యూస్‌ను సేవిస్తుంటే జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ఈ ఆకుల జ్యూస్‌లో పపైన్, కైమోపపైన్ అనే ఎంజైమ్‌లు ఉంటాయి. ఇవి మనం తిన్న ఆహారాన్ని సులభంగా జీర్ణం చేస్తాయి. కనుక అజీర్తి ఉన్నవారు ఈ ఆకుల రసాన్ని తాగుతుంటే ఎంతగానో ఉపశమనం లభిస్తుంది. తిన్న ఆహారం జీర్ణమై అజీర్తి తగ్గుతుంది. అలాగే గ్యాస్, కడుపు ఉబ్బరం, అసిడిటీ నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది.

షుగర్ తగ్గేందుకు..: జీర్ణాశయంలో అల్సర్లు ఉన్నవారు బొప్పాయి ఆకుల రసాన్ని తాగుతుంటే ఫలితం ఉంటుంది. మలబద్ధకం ఉన్నవారికి కూడా ఈ ఆకులు ఔషధంగా పనిచేస్తాయి. బొప్పాయి ఆకుల్లో పపైన్‌తోపాటు ఫ్లేవనాయిడ్స్, విటమిన్ ఇ అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఇన్ ఫ్లామేటరీ కారకాలుగా పనిచేస్తాయి. అందువల్ల బొప్పాయి ఆకుల రసాన్ని తాగితే శరీరంలోని వాపులు, నొప్పులు తగ్గిపోతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్, కీళ్ల నొప్పులు, కండరాల నొప్పులు, చర్మంపై దద్దుర్లు ఉన్నవారికి ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. ఆయా సమస్యలను వెంటనే తగ్గించుకోవచ్చు. ఈ ఆకుల రసాన్ని సేవిస్తుంటే షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంటాయని పలువురు సైంటిస్టులు జంతువులపై చేసిన అధ్యయనాల్లో వెల్లడైంది. బొప్పాయి ఆకుల రసాన్ని సేవిస్తుంటే ఇన్సులిన్ సరిగ్గా ఉత్పత్తి అవుతుంది. దీన్ని శరీరం సక్రమంగా వినియోగించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది.

రోగ నిరోధక శక్తికి..: బొప్పాయి ఆకుల్లో విటమిన్లు ఎ, సి, ఇలతోపాటు అనేక యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్ బారి నుంచి చర్మ కణాలను రక్షిస్తాయి. దీంతో కొల్లాజెన్ ఉత్పత్తి పెరుగుతుంది. ఇది చర్మం కాంతివంతంగా మారేలా చేస్తుంది. చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. చర్మంపై ఉండే ముడతలు, మచ్చలు, మొటిమలు పోతాయి. యవ్వనంగా కనిపిస్తారు. బొప్పాయి ఆకుల్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది.

ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. వివిధ రకాల ఇన్‌ఫెక్షన్లు, వ్యాధులు రాకుండా చూస్తుంది. బొప్పాయి ఆకుల పేస్ట్‌ను జుట్టుకు నేరుగా అప్లై చేయవచ్చు.

దీంతో చుండ్రు, దురద, జుట్టు రాలడం తగ్గిపోతాయి. జుట్టు ఒత్తుగా పెరిగి దృఢంగా, ఆరోగ్యంగా ఉంటుంది. ఇలా బొప్పాయి ఆకులతో అనేక లాభాలను పొందవచ్చు. అయితే బొప్పాయి ఆకుల రసాన్ని రోజుకు 2 సార్లు, పావు టీస్పూన్ మోతాదులోనే తీసుకోవాలి. ఎక్కువగా తీసుకుంటే అలర్జీలు వచ్చి వికారం, వాంతికి వచ్చినట్లు ఉండడం, విరేచనాలు అవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అలర్జీలు ఉన్నవారు ఈ జ్యూస్‌ను సేవించకూడదు.

# కారంగా ఉంటుందని పచ్చిమిర్చిని పక్కన పెట్టేస్తున్నారా..

### ఈ లాభాలు తెలిస్తే ఇకపై అలా చేయరు..!

ఒకప్పుడు మన పూర్వీకులతోపాటు పెద్దలు కూడా పచ్చి మిర్చిని రోజూ తినేవారు. దీన్ని వారు తమ రోజువారి ఆహారంలో భాగం చేసుకునేవారు. చద్దన్నంలో పచ్చి మిర్చిని నంజుకుని తినేవారు. అయితే పచ్చి మిర్చి వల్ల కలిగే లాభాలు తెలిస్తే ఎవరైనా దీన్ని ఇష్టంగా తింటారు. ఒకప్పుడు మన పూర్వీకులు వీటిని రోజూ తినేవారు. అందుకనే వారు ఎంత వయస్సు వచ్చినా ఆరోగ్యంగా ఉండేవారు. ఈ క్రమంలోనే పచ్చి మిర్చిని ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలు పొందవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. పచ్చి మిర్చి కారంగా ఉంటుందని చాలా మంది తినేందుకు ఆసక్తిని చూపించరు. కూరల్లో వచ్చినా పడేస్తుంటారు. కానీ పచ్చి మిర్చిలో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి. ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి.

రోగ నిరోధక శక్తికి..: పచ్చి మిర్చిలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. నారింజ పండ్లలో కన్నా పచ్చి మిర్చిలోనే అధికంగా విటమిన్ సి ఉంటుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. కనుక పచ్చిమిర్చిని ఆహారంలో భాగం చేసుకుంటే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దీంతో శరీరం వ్యాధులు, ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. రోగాలు రాకుండా చూస్తుంది. పచ్చి మిర్చిలో బీటా కెరోటిన్ అధికంగా ఉంటుంది. ఇది మన శరీరంలో విటమిన్ ఎ గా మారుతుంది. దీంతో కంటి చూపు మెరుగు పడుతుంది. కళ్ల సమస్యలు తగ్గిపోతాయి. వృద్ధాప్యంలో వచ్చే శుక్లాలు రాకుండా అడ్డుకోవచ్చు. బరువు తగ్గేందుకు..: పచ్చి మిర్చిలో విటమిన్ బి6, బి9 అధికంగా ఉంటాయి. ఇవి మన శరీర మెటబాలిజంను మెరుగు పరుస్తాయి. దీంతో క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరిగి అధిక బరువు తగ్గుతారు. ఈ విటమిన్ల వల్ల నాడీ మండల వ్యవస్థ ఆరోగ్యం



మెరుగు పడుతుంది. నరాల బలహీన తగ్గుతుంది. మెడ, భుజాల నొప్పుల నుంచి ఉపశ మనం లభిస్తుంది.ఎర్ర రక్త కణాలుఉత్పత్తి అవుతాయి.రక్తం పెరుగు తుంది. రక్తహీనత తగ్గుతుంది. పచ్చిమిర్చిలో అనేక రకాల యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి.ఇవి ఆక్సీకరణఒత్తిడిని తగ్గిస్తాయి.దీంతో క్యాన్స ర్, డయాబెటిస్, గుండె జబ్బులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. జీర్ణక్రియకు..: పచ్చిమిర్చిలో క్యాప్సెయిసిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది థర్మోజెనిక్ గుణాలను కలిగి ఉంటుంది. అంటే శరీర ఉష్ణోగ్రతను కాసేపు పెంచుతుందన్నమాట. దీంతో మెటబాలిజం పెరుగుతుంది. ఫలితంగా క్యాలరీలు ఖర్చయి కొవ్వు కరుగుతుంది. కాబట్టి పచ్చి మిర్చిని తింటుంటే బరువును తగ్గించుకోవడం తేలికవుతుంది. పచ్చి మిర్చిని తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. దీంతో ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. ఫలితంగా ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయపడుతుంది. పచ్చి మిర్చిని అధికంగా తింటే కడుపులో మంట వస్తుంది. కానీ మోతాదులో తింటే జీర్ణ క్రియకు సహాయ పడతాయి. తిన్న ఆహారం సరిగ్గా జీర్ణం అయ్యేలా చేస్తాయి. ఇలా పచ్చిమిర్చితో అనేక ప్రయోజనాలను పొందవచ్చు.

# ఆరోగ్యంగా ఉన్నప్పుడే..



మనిషి ఆరోగ్యంగా ఉన్నప్పుడు చేసే దాన ధర్మాలే నిజమైనవి. మంచి పనులు చేయాలని భావించి దానికి కట్టుబడి ఉండాలి. తన శక్తి మేరకు దైవ మార్గంలో ధనాన్ని ఖర్చు పెట్టాలి, దానాలు చేయాలి. మంచి పనులు చేస్తూ చనిపోతే తగినంత పుణ్యఫలం వస్తుంది. అయితే జీవితమంతా మంచిపనులు, దానాలు చేయకుండా కేవలం ముసలితనంలో, మరణ దశలో చేయడం సత్ఫలితాలను ఇవ్వవు. అల్లాహ్‌ను విశ్వసించి, ఆయన మార్గంలో పోరాడటం, దానం చేయడం ఉత్తమమైన సత్కార్యం. పని రాని వాళ్లకు పనిచేసి పెట్టడం, పనిచేసే వాళ్లకు సాయపడటం కూడా పుణ్య ఫలితాన్ని కలిగించేవే. ప్రతి తస్బీహ్ పలుకు ఒక సత్కార్యమే. అల్లాహ్‌ను కీర్తించడం, మంచిని ఆదేశించడం కూడా మంచిపనులే. సాటివారిని నవ్వుతూ పలకరించే మంచి నడవడిక కూడా మంచిపనే. ఇతరులను మాటలతో కాని, చేతలతో కాని హింసించకుండా ఉండటం కూడా గొప్పపనే. అందరూ ప్రార్థనలు చేసే మసీదులను శుభ్రం చేయడం దైవానికి ఇష్టమైన మంచిపని. ఇతరుల కోసం, భావితరాల కోసం పండ్ల చెట్లను నాటడం ఎంతో పుణ్యకార్యం. కష్టపడి చేసిన సత్కార్యానికి పుణ్యఫలం ఎక్కువగా ఉంటుంది. మన దగ్గర ఉన్న గుక్కెడు మేకపాలతో ఇతరుల దాహార్తి తీర్చినా పుణ్యప్రదమే. మంచి మనసుతో ఒక్క ఖర్జూరపు ముక్క దానం చేసినా మనం నరకాగ్ని నుంచి తప్పుకోవచ్చు. భూతదయ కలిగి ఉండటం, నలుగురు నడిచే బాటను శుభ్రం చేయడం, నమాజు కోసం మసీదు వైపు వేసే అడుగులు, ఇతరుల తగాదా పరిష్కరించడమూ మంచిపనుల ఖాతాలోకే వస్తాయి.

## అందానికి సబ్జా సాయం!

సబ్జా గింజలు.. ఆరోగ్యానికి ఎంతో మేలుచేస్తాయి. ముఖ్యంగా, వేసవిలో వేధించే వేడిని తగ్గిస్తాయి. శరీరం నుంచి టాక్సిన్స్‌ను బయటికి పంపడంలోనూ సాయపడుతాయి. అయితే, అందాన్ని కాపాడటంలోనూ సబ్జా గింజలు ముందుంటాయి. చర్మాన్ని లోలోపలి నుంచి శుభ్రం చేయడంలో సబ్జా గింజలు సమర్థంగా పనిచేస్తాయి. వీటిలో సహజంగా ఉండే డీటాక్స్ గుణాలు.. చర్మం లోపలి పొరల్లో చేరిన టాక్సిన్లను బయటికి పంపిస్తాయి. దాంతో చర్మం కాంతిమంతంగా మారుతుంది. మొటిమలూ తగ్గుముఖం పడతాయి.తక్కువ క్యాలరీలు, అధిక ఫైబర్‌తో నిండిన సబ్జా గింజలు.. ఆకలిని నియంత్రిస్తాయి. ఫలితంగా బరువు తగ్గడంలో సాయపడతాయి.సబ్జా గింజల్లో ఉండే యాంటి బయోటిక్, యాంటి ఫంగల్, యాంటి మైక్రోబియల్ లక్షణాలు.. చర్మ ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి. ఇందుకు కారణమయ్యే బ్యాక్టీరియా, ఇతర సూక్ష్మజీవుల పెరుగుదలను నిరోధించడంలో సహాయపడతాయి. సబ్జాలో ఉండే చర్మ స్థితిస్థాపక లక్షణాలు.. చర్మం త్వరగా కోలుకోవడానికి తోడ్పడతాయి. చర్మానికే కాదు.. జుట్టుకూ సబ్జా గింజలు మంచి పోషణ అందిస్తాయి. వీటిలో అధికంగా లభించే విటమిన్ కె, బీటా కెరోటిన్, ఇతర ప్రొటీన్లు.. జుట్టు, కుదుళ్లు దృఢంగా ఉండేలా చేస్తాయి. వీటిని క్రమం తప్పకుండా తీసుకుంటే.. జుట్టు రాలే సమస్య తగ్గుతుంది.

## మేనికి.. పసుపు నూనె



ఆరోగ్యంతోపాటు అందాన్ని కాపాడటంలో 'పసుపు' ముందుంటుంది. అయితే, పసుపు మొక్క వేళ్ల నుంచి తీసిన నూనె కూడా అందాన్ని అందలం ఎక్కిస్తుందని సౌందర్య నిపుణులు చెబుతున్నారు. ముఖంపై మొటిమలు, మచ్చలకు కారణమయ్యే సీబమ్ ఉత్పత్తిని క్రమబద్ధం చేయడంలో పసుపు నూనె సమర్థంగా పనిచేస్తుంది. ఫలితంగా మొటిమల బెడద తగ్గుతుంది. పసుపు నూనెలో ఉండే యాంటి ఆక్సిడెంట్లు, యాంటి ఇన్‌ఫ్లమేటరీ గుణాలు.. చర్మానికి కావాల్సిన తేమను అందించి, పొడి చర్మం సమస్యను దూరం చేస్తాయి. ఇక ముఖంపై ముడతలు, గీతలను నివారించడం వల్ల మేనిఛాయ మరింత మెరుగవుతుంది.పసుపు నూనెలో యాంటి మైక్రోబియల్ గుణాలు సమృద్ధిగా ఉంటాయి. ఇందులో ఉండే 'కర్కుమిన్' అనే సమ్మేళనం.. చర్మ సంబంధ ఇన్ఫెక్షన్లు రాకుండా కాపాడుతుంది. మొటిమలు, తామర, సొరియాసిస్ వంటి చర్మ సమస్యలనూ తగ్గిస్తుంది. ముఖంపై ఏర్పడే కొన్ని రకాల మచ్చలనూ నివారిస్తుంది. ఇందులోని యాంటి ఆక్సిడెంట్స్.. ఫ్రీరాడికల్స్‌ను సమతుల్యం చేస్తాయి. చర్మకణాలు దెబ్బతినకుండా కాపాడి.. వృద్ధాప్య ప్రక్రియను నెమ్మదింప జేస్తాయి. చర్మంపై మడతలు, మచ్చల్ని దూరం చేస్తాయి. దాంతో.. చర్మం ఎప్పుడూ యవ్వనంగా కనిపిస్తుంది.


# హైవేల నిర్మాణంలో 2 గిన్నిస్ రికార్డులు

కర్నూలు: ఏపీలో జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించి రెండు గిన్నిస్ వరడల్డ్ రికార్డులు నమోదయ్యాయి. ఈ విషయాన్ని ఏపీ సీఎం చంద్రబాబు వెల్లడించారు. భారత జాతీయ రహదారుల సంస్థ, రాజ్‌పథ్ ఇన్‌ఫ్రాకాన్ ప్రైవేట్ లిమిటెడ్ భాగస్వామ్యంతో ఆంధ్రప్రదేశ్‌లో అద్భుతమైన ఘనతను సాధించింది.బెంగళూరు- కడప- విజయవాడ ఎకనామిక్ కారిడార్ నిర్మాణంలో భాగంగా, కేవలం 24 గంటల వ్యవధిలో నిరంతరాయంగా 28.95 లేన్-కిలోమీటర్ల మేర రహదారిని నిర్మించి, 10,675 మెట్రిక్ టన్నుల బిటుమినస్ కాంక్రీటును వేయడం ద్వారా రెండు గిన్నిస్ వరల్డ్ రికార్డులను సృష్టించింది. ప్రపంచస్థాయి రహదారి మౌలిక సదుపాయాలను నిర్మించాలనే భారత ప్రభుత్వ సంకల్పానికి మరియు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ మార్గదర్శకత్వానికి ఇది నిదర్శనంగా నిలుస్తోంది.ఈ అసాధారణ విజయం ఇంజనీర్లు, కార్మికులు మరియు ఫీల్డ్ టీమ్‌ల అంకితభావంతో సాధ్యమైందని చంద్రబాబు అన్నారు. ఎన్‌హెచ్‌ఏఐ నిర్దేశించిన అత్యంత కఠినమైన నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూనే ఈ రికార్డును నెలకొల్పడం విశేషం. ఇదే ఉత్సాహంతో జనవరి 11, 2026 నాటికి ఈ ప్రతిష్టాత్మక కారిడార్‌లోని ప్యాకేజీ 2, 3లలో మరో రెండు గిన్నిస్ వరల్డ్ రికార్డులను సాధించేందుకు బృందం సిద్ధమవుతోంది. భారతదేశం నిర్మిస్తోంది.. ఆంధ్రప్రదేశ్ అందిస్తోంది అనే నినాదానికి ఈ ప్రాజెక్ట్ ఒక నిలువెత్తు సాక్ష్యంగా



నిలుస్తోందని చంద్రబాబు పేర్కొన్నారు. ఈ ఆర్థిక కారిడార్ బెంగళూరు, విజయవాడ మధ్య ప్రయాణ సమయాన్ని భారీగా తగ్గించనుంది. ఇది రాయలసీమ మరియు కోస్తా ఆంధ్ర ప్రాంతాల పారిశ్రామిక అభివృద్ధికి కీలకం కానుంది. గతంలో మహారాష్ట్రలోని అమరావతి- అకోలామధ్య75 కిలోమీటర్ల సింగిల్ లేన్ రహదారిని 105 గంటల్లో నిర్మించి ఎన్‌హెచ్‌ఏఐ రికార్డు సృష్టించింది. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో కేవలం 24 గంటల్లోనే ఇంత భారీ స్థాయిలో కాంక్రీట్ వేయడం మరో మైలురాయి. ఇటువంటి భారీ పనుల కోసం పేవర్ మెషీన్స్, అత్యాధునిక 'బిటుమిన్ మిక్సింగ్ ప్లాంట్లను' ఉపయోగిస్తారు, ఇవి గంటకు వందల టన్నుల మెటీరియల్‌ను ప్రాసెస్ చేయగలవు.

# డిజిటల్ జోరులో తెలంగాణ




**- ల్యాప్‌టాప్‌ల వినియోగంలో దేశంలోనే టాప్!**
**- పట్టణ గృహాల్లో ల్యాప్‌టాప్‌ల వినియోగంలో దేశంలోనే మొదటి స్థానం**
**- డ్యూరబుల్ గూడ్స్ కొనుగోలులో మహారాష్ట్ర తర్వాత రెండో స్థానం**
**- మొబైల్ ఫోన్ల విప్లవంతో తగ్గుతున్న టీవీ ప్రాధాన్యత**
**- మూతపడే దిశలో కొన్ని వినోద ఛానళ్లు**
**- ప్రధాన మంత్రి ఆర్థిక సలహా మండలి నివేదికలో ఆసక్తికర అంశాల వెల్లడి**

హైదరాబాద్: సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడంలో తెలంగాణ రాష్ట్రం మరోసారి దేశంలోనే అగ్రగామిగా నిలిచింది. దేశవ్యాప్తంగా పట్టణ ప్రాంతాల్లోని గృహాల్లో అత్యధికంగా ల్యాప్‌టాప్‌లు ఉన్న రాష్ట్రంగా తెలంగాణ రికార్డు సృష్టించింది. గత పదేళ్లలో 10 శాతంగా ఉన్న ల్యాప్‌టాప్‌ల వినియోగం ప్రస్తుతం 19 శాతానికి చేరుకుంది. ఐటీ విస్తరణ, డిజిటల్ వర్క్ కల్చర్, విద్యా అవసరాలే ఈ వృద్ధికి ప్రధాన కారణమని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఈ మేరకు ప్రధాన మంత్రి ఆర్థిక సలహా మండలి 'చేంజెస్ ఇన్ డ్యూరబుల్ గూడ్స్ ఓనర్షిప్ ఇన్ ఇండియా' పేరుతో తాజా నివేదికను విడుదల చేసింది. ఖర్చులోనూ మనమే మేటి: దీర్ఘకాలిక వినియోగ వస్తువుల (డ్యూరబుల్ గూడ్స్)పై ఖర్చు చేయడంలో తెలంగాణ దేశంలోనే రెండో స్థానంలో నిలిచింది. మహారాష్ట్రలో సగటు వ్యక్తి ఖర్చు రూ. 1,191 ఉండగా, తెలంగాణలో రూ. 1,022గా నమోదైంది. రాష్ట్రంలోని పట్టణాల్లో 63 శాతం మందికి సొంత వాహనాలు ఉండగా, 58 శాతం ఇళ్లలో ఫ్రిజ్‌లు, 45 శాతం ఇళ్లలో ఎయిర్ కూలర్లు ఉన్నాయి. అయితే వాషింగ్ మెషీన్ల వినియోగం మాత్రం 33 శాతానికే పరిమితం కావడం గమనార్హం. కర్ణాటకను మించిన వృద్ధి: టెక్ హబ్‌గా పేరున్న కర్ణాటకలో ల్యాప్‌టాప్ వినియోగ వృద్ధి 2 నుంచి 3 శాతానికే పరిమితం కాగా, తెలంగాణలో ఇది ఏకంగా 9 శాతం పెరగడం విశేషం. ఇది రాష్ట్ర ప్రజల జీవన ప్రమాణాలు, ఉత్పాదకత మెరుగు దలకు నిదర్శనమని నివేదిక పేర్కొంది. కాగా, మొబైల్ ఫోన్ల వినియోగం గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అన్వయించుకుని నిత్యావసరంగా మారింది.

తగ్గుతున్న టీవీల ప్రభ: మొబైల్ డేటా చౌకగా లభించడం, ఓటీటీల హవా పెరగడంతో టీవీల ప్రాధాన్యం క్రమంగా తగ్గుతోంది. తెలంగాణలోని పట్టణాల్లో 80శాతం, గ్రామాల్లో 60 శాతం మందికి టీవీలు ఉన్నప్పటికీ, వినోదం కోసం మొబైల్ ఫోన్లకే ఎక్కువ మొగ్గుచూపుతున్నారు. యాడ్స్ గోల లేకపోవడం, నచ్చిన సమయంలో నచ్చిన కంటెంట్ చూసే వీలుండటంతో చిన్నారుల నుంచి వృద్ధుల వరకు మొబైల్స్‌కే ప్రాధాన్యం ఇస్తున్నారు. ఈ మార్పుల వల్ల నిర్వహణ భారం పెరిగి కొన్ని వినోద ఛానళ్లు మూతపడే పరిస్థితి ఏర్పడిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



# టాప్ గేర్ లో రియల్ ఎస్టేట్

హైదరాబాద్: దేశంలోని 8 ప్రధాన నగరాల్లో చూస్తే హౌసింగ్ సేల్స్ (ఇళ్లు లేదా ఫ్లాట్ల విక్రయాలు) గతేడాది 3.48 లక్షల యూనిట్లుగా ఉన్నాయి. ఇది అంతకుముందు సంవత్సరంతో పోలిస్తే స్వల్పంగా ఒక శాతం తగ్గిందని చెప్పొచ్చు. అయితే ఇదే సమయంలో ఈ ప్రధాన నగరాల్లో ఇళ్ల ధరలు సగటున 19 శాతం వరకు పెరిగినట్లు పేర్కొంది. బుధవారం రోజు వర్చువల్ ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించిన ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ నైట్‌ఫ్రాంక్ ఇండియా ఈ డేటా విడుదల చేసింది. ఇక్కడ ప్రధానంగా హోం లోన్ వడ్డీ రేట్లు తగ్గడం సహా ఆర్థిక వ్యవస్థ బలంగా ఉండటం, ద్రవ్యోల్బణం తగ్గుతుండటం వంటివి హౌసింగ్ డిమాండ్‌ను స్థిరంగా ఉంచేందుకు దోహదం చేసినట్లు తెలిపింది. ఈ 8 ప్రధాన నగరాలు చూస్తే ఢిల్లీ- ఔఅఖీ, ముంబై, బెంగళూరు, పుణె, హైదరాబాద్, అహ్మదాబాద్, చెన్నై, కోల్‌కతా ఉన్నాయి.ఇక్కడ ప్రధాన నగరాల్లో హైదరాబాద్‌లోనే సేల్స్ కాస్త ఎక్కువగా పెరిగాయి. ఇక్కడ 2025 సంవత్సరంలో మొత్తం ఇళ్ల విక్రయాలు 4 శాతం పెరిగి 38,403 యూనిట్లకు చేరుకున్నాయి. ఇదే సమయంలో ఇళ్లు లేదా ఫ్లాట్స్ ధరలు కూడా 13 శాతం వరకు పెరిగి చదరపు అడుగుకు సగటు ధర రూ. 6,721 గా ఉంది. రెండో అర్ధభాగంలో అంటే జులై- డిసెంబర్ సమయంలో హౌసింగ్ సేల్స్ హైదరాబాద్ నగరంలో 19,355 గా ఉండగా.. ఇది అంతకు ముందు సంవత్సరం ఇదే సమయంతో పోలిస్తే 5 శాతం ఎక్కువ.కొత్త ఇళ్ల సప్లై విషయానికి వస్తే 2025లో హైదరాబాద్‌లో ఇది 40,737 యూనిట్లుగా ఉండగా.. అంతకుముందు ఏడాదితో పోలిస్తే ఇది 7 శాతం తగ్గింది. ఇక 2025లో అన్‌సోల్డ్ ఇన్వెంటరీ అంటే అమ్ముడు పోని ఇళ్లు లేదా ఫ్లాట్ల సంఖ్య హైదరాబాద్‌లోనే 54,878 యూనిట్లుగా ఉండటం గమనార్హం. అంటే ఇక్కడ డిమాండ్‌కు మించి కొత్త ఇళ్ల సప్లైఉండటమే ప్రధాన కారణంగా తెలుస్తోంది. హైదరాబాద్‌లో ప్రధానంగామౌలిక వసతుల కల్పన, ఉద్యోగాల సృష్టిలో దూసుకెళ్తుండటం వల్ల రియల్ ఎస్టేట్ కూడా వృద్ధి చెందుతు న్నట్లు నైట్ ఫ్రాంక్ ఇండియా రిపోర్ట్ తెలిపింది.ముంబైలో హౌసింగ్ సేల్స్ ఒక శాతం పెరిగి 97,188 యూనిట్లుగా ఉంది. ఇక్కడ సగటున ఇళ్ల ధరలు 7 శాతం పెరిగి చదరపు అడుగుకు రూ. 8,856గాఉంది. బెంగళూరులో ఇళ్ల విక్రయాలు స్థిరంగా 55,373 యూనిట్లుగా ఉంది. ఇళ్ల ధరలు సగటున 12 శాతంవరకు పెరిగి చ.అడుగుకు రూ. 7,388గా ఉంది. పుణె, ఢిల్లీ, కోల్‌కతాలోనూ ఇళ్ల అమ్మకాలు కాస్త తగ్గుముఖం పట్టాయి.

# అడ్డంగా బుక్కైన టీడీపీ నేత..!

తిరుపతి: రాజకీయ అధికారాన్ని అడ్డం పెట్టుకుని ప్రభుత్వ భూములను, మాజీ సైనికులకు కేటాయించిన స్థలాలను చెరబట్టారనే ఆరోపణలు అన్నమయ్య జిల్లా రాజకీయాల్లో ఇప్పుడు పెను ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. మదనపల్లె టీడీపీ మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్‌పై వచ్చిన భూ ఆక్రమణ ఆరోపణలపై లోకాయుక్త సీరియస్ అయ్యింది. పేదలకు, సైనికులకు చెందాల్సిన భూములను నకిలీ పత్రాలతో కాజేసిన వైనంపై కలెక్టర్ నివేదిక ఇవ్వడంతో ఈ వ్యవహారం మరోసారి తెరపైకి వచ్చింది.మదనపల్లె నియోజకవర్గం పరిధిలోని బి.కె.పల్లి గ్రామంలో సర్వే నంబర్ 8/1లో ఉన్న సుమారు మూడు ఎకరాల భూమి చుట్టూ ఈ వివాదం ముడిపడి ఉంది. ఇది ప్రభుత్వ రికార్డుల ప్రకారం 'చెరువు పోరంబోకు' భూమి. దీనిని గతంలో దేశం కోసం పోరాడిన మాజీ సైనికులకు ప్రభుత్వం కేటాయించింది. అయితే, 2016లో దొమ్మలపాటి రమేష్ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో తన రాజకీయ పలుకుబడిని ఉపయోగించి ఈ భూమిని కబ్జా చేశారనేది ప్రధాన ఆరోపణసుమారు 2.92 ఎకరాల ఈ విలువైన భూమిని నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి, మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్,ఆయన భార్య సరళ పేరిట రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. కోట్లాది రూపాయల విలువ చేసే ఈ ప్రభుత్వ భూమిని ప్రైవేట్ ఆస్తిగా మార్చుకునే క్రమంలో రెవెన్యూ చట్టాలను, నిబంధనలను తుంగలో తొక్కినట్లు అధికారుల విచారణలో తేలింది. ఈ భూ కుంభకోణంలో కేవలం రాజకీయ నాయకులే కాదు, బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న రెవెన్యూ అధికారులు కూడా కీలక పాత్ర పోషించడం విస్మయం కలిగిస్తోంది. అప్పటి తహశీల్దార్ శివరామిరెడ్డి, ఆర్ఐ, విఆర్ఓ లు ఎమ్మెల్యేతో కుమ్మక్కై రికార్డులను తారుమారు చేశారు.మరీ ముఖ్యంగా, ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు రోజైన ఆదివారం తహశీల్దార్ కార్యాలయం తెరిచి మరీ రికార్డులను మార్చినట్లు విచారణలో బయటపడింది. ఆన్‌లైన్ రికార్డుల్లో పేర్లు మార్చడం, నకిలీ పట్టాలు సృష్టించడం వంటివి అత్యంత పథకం ప్రకారం జరిగాయి. సాక్షాత్తు జిల్లా కలెక్టర్ ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో ఈ విషయాన్ని స్పష్టంగా పేర్కొనడం గమనార్హం. మాజీ ఎమ్మెల్యే ఒత్తిడికి తలొగ్గి, నిబంధనలకు విరుద్ధంగా అధికారులు సహకరించారని కలెక్టర్ నివేదిక నిర్ధారించింది.ఈ అక్రమాలపై దాఖలైన ఫిర్యాదును విచారించిన లోకాయుక్త న్యాయస్థానం తీవ్రంగా స్పందించింది. మాజీ సైనికులకు ఇవ్వాల్సిన భూమిని కబ్జా చేయడం, చెరువు పోరంబోకు భూమిని ఆక్రమించడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. కలెక్టర్ నివేదిక ఆధారంగా తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. దీంతో ప్రభుత్వం దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించింది. ఈఅక్రమాలకు సహకరించిన ఐదుగురు ప్రభుత్వ అధికారులపై క్రమశిక్షణా చర్యలకు ఆదేశాలు జారీ చేసింది. అంతేకాకుండా, ఆంధ్రప్రదేశ్ భూ ఆక్రమణ చట్టం కింద బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని స్పష్టం చేసింది.మదనపల్లెలో ఇటీవల సబ్-కలెక్టర్ కార్యాలయంలో ఫైళ్ల దగ్ధం ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఆ ఘటన మరువకముందే, ఇప్పుడు మాజీ ఎమ్మెల్యేపై భూ కబ్జా ఆరోపణలు రుజువు కావడం, లోకాయుక్త జోక్యం చేసుకోవడం దొమ్మలపాటి రమేష్ రాజకీయ భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసే అవకాశం ఉంది.సాధారణంగా రాజకీయ ఆరోపణలు వేరు, సాంకేతిక ఆధారాలతో కూడిన అధికారుల నివేదికలు వేరు. ఇక్కడ కలెక్టర్ స్వయంగా విచారణ జరిపి, రికార్డుల తారుమారుని నిర్ధారించడం మాజీ ఎమ్మెల్యేకు పెద్ద ఎదురుదెబ్బే. రాబోయే రోజుల్లో ఈ కేసు విచారణ ఎలా సాగుతుంది? క్రిమినల్ కేసుల నమోదు తర్వాత అరెస్టుల వరకూ వెళ్తుందా? అన్నది ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది. ఏది ఏమైనా, కంచే చేను మేసిన చందంగా రక్షించాల్సిన ప్రజాప్రతినిధులే భక్షకులుగా మారారన్న విమర్శలకు ఈ ఘటన బలం చేకూరుస్తోంది.



## పాకిస్తాన్ లో కరువు ఛాయలు

న్యూఢిల్లీ: గత ఏడాది ఏప్రిల్‌లో జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి జరిగింది. 26 మంది పర్యాటకులు చనిపోయారు. దీంతో భారత ప్రభుత్వం సింధు జల ఒప్పందం రద్దు చేసింది. 1969లో జరిగిన ఈ ఒప్పందం నిలిపివేయడంతో మన దేశం నుంచి పాకిస్తాన్‌లోకి వెళ్లాల్సిన జలాలు ఆగిపోయాయి. అవసరం లేని సమయంలో వరదలు వస్తున్నాయి. తాజాగా ఒప్పందం నిలివేత ఎఫెక్ట్ పాకిస్తాన్‌లో స్పష్టంగా కనిపిస్తోంది. చుక్క నీరు కూడా పాకిస్తాన్ దాటి వెళ్లడం లేదు. దీంతో దాయాది దేశంలో కరువు ఛాయలు కనిపిస్తున్నాయి.భారత్ పాక్‌పై ఉగ్రవాద కార్యకలాపాలకు ప్రతీకారంగా ఈ చర్య తీసుకుంది. పాకిస్తాన్‌లో సింధు, జెహ్లం, చెనాబ్ నదులపై ఆధారపడిన వ్యవసాయం, రోజువారీ జీవనం కష్టమవుతోంది. డ్యామ్‌ల నిర్మాణం, నీటి నిల్వలు భారత్‌కు ప్రయోజనకరంగా మారాయి. ఇప్పటికే పీకల్లోతు ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన పాకిస్తాన్‌లోతాజాగా జలసంక్షోభంతప్పదని విశ్లేషకు లు భావిస్తున్నారు.పాకిస్తాన్ మొత్తం వ్యవసాయంలో చాలా వరకు సింధు జలాలపైఆధారపడి సాగుతోంది. నీటి నిలిపివేతతో 30 నుంచి 40 శాతం వ్యవసాయం తగ్గే అవకాశం ఉంది. ఆహార భద్రత దెబ్బతినే ప్రమాదం ఉంది. నదీ ప్రవాహ మార్పులు డెల్టా ప్రాంతాల్లో ఉప్పు పెరగడం, జీవవైవిధ్య నష్టానికి దారితీస్తాయి. ఈ నేపథ్యంలో పాక్ అంతర్జాతీయ మధ్యవర్తిత్వం కోరవచ్చు. కానీ భారత్ దృఢంగా నిలబడుతుంది. ఒప్పందం పునరుద్ధరించే అవకాశాలు తక్కువ.

# విప్లవాత్మక నిర్ణయాలకు ఇదే సమయం..!

క్యాలెండర్లు మారుతూ ఉంటాయి. అయితే ప్రజల జీవితాలు ఏ మేరకు మారాయి..ఎంతమేరకు మనం చేసిన పాలన ప్రజల ఇతోధిక అభివృద్ధికి దోహదపడిందో అన్నది పాలకులు ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఏటేటా ప్రజల జీవనం ఛిద్రం అవుతున్నా, సరైన నిర్ణయాలు తీసుకోక పోవడం వల్ల దేశం నానాటికీ దిగజారి పోతోంది. అన్ని రంగాలు కుదేలవుతున్నాయి. ప్రధానంగా విద్య,వైద్యరంగాల్లో పెనుమార్పులు ఏవీ కానరావడం లేదు. ఇదంతా కేవలం పాలకుల లోపభూయిష్ట నిర్ణయాల కారణంగానే చూడాలి. ప్రభుత్వాలు వస్తున్న ఆదయాలను అభివృద్ది వైపు కాకుండా ఓటు బ్యాంక్‌కు ఉయోగపడే పథకాలకు మళ్లించడం వల్ల అప్పుల్లో కూరుకుపోతున్నాం. దేశం యావత్తూ ఇదే పరిస్థితి ఉంది. సంక్షేమం పేరుతో చేస్తున్న విన్యాసాల కారణంగా పురోగమనం తగ్గింది. కనీసం రోడ్లు వేయలేని దురవస్థలు చూస్తున్నాం.తెలుగు రాష్ట్రాల్లోనూ పరిస్థితులు ఆందోళనకరంగానే ఉన్నాయి. పరిశ్రమల ఏర్పాటుకానీ, ఉపాధి కల్పన కానీ ప్రజల ఆకాంక్షలకు తగ్గట్టుగాలేవు. దీంతో ప్రజల జీవన ప్రమాణాలు ఏమాత్రం పెరగడం లేదు.

మరోవైపు పరిశ్రమల పేరు చెప్పి, కార్పొరేట్లకు భూ సంతర్పణ కొనసాగుతోంది. గిట్టుబాటు ధరలు లేక రైతాంగం ఆందోళన చెందుతోంది. ప్రభుత్వ వైద్య రంగాన్ని కార్పొరేట్లకు అప్పచెప్పడానికి పాలకులు పరుగులు తీస్తున్నారు. విశాఖ ఉక్కును ప్రైవేటీకరించే కుట్రలు ఆగలేదు. 2025లో జరిగిని తీరును చూస్తూ 2026లో ఏదో అద్భుతం జరుగుతుందని అనుకోవడానికి లేదు. నూతన సంవత్సరం 2026లోకి అడుగుపెట్టాం. గత కాలపు అనుభవాలు పాఠాలుగా మార్చుకోవడానికి, గుణపాఠాలు నేర్చుకుని ముందుకు అడుగు వేయడానికి ఇది సరైన సమయం! 2025వ సంవత్సరం మన ముందుంచిన కఠోర వాస్తవాలు నూతన సంవత్సరానికి స్పష్టమైన హెచ్చరికగా నిలుస్తున్నాయి. అసమానతలు ప్రమాదకర స్థాయికి చేరడం, నిరుద్యోగం తీవ్రమవ్వడం,

కార్పొరేట్ దురాశలతో ప్రజల జీవనాధారాలు కుదేలవడం, పాలకుల రాజకీయాలు కార్పొరేట్ల లాభాల ఆశలతో జత కలవడం ఇవన్నీ గత ఏడాది సాధారణ ప్రజల జీవితాన్ని నేరుగా ప్రభావితం చేసిన అంశాలు. దేశ సంపదలో నలభై శాతం కేవలం ఒక్క శాతం మంది వద్ద కేంద్రీకృత మవ్వడం, మరోవైపు కోట్లాది మంది కూడు,గూడు,గుడ్డ,విద్య-వైద్యం వంటి మౌలిక అవసరాలు కూడా తీరని దుస్థితి నెలకొంది.

ఈ సమస్యలను పరిష్కరించాల్సిన పాలకులు దానికి భిన్నంగా తమ పాలన సాగిస్తున్నారు. విద్య, ఉపాధి రంగాలు అత్యంత దయనీయ స్థితికి చేరాయి. ఇప్పటివరకు అంతో, ఇంతో విశ్వాసం పొందిన న్యాయ వ్యవస్థ గత కాలపు ఖ్యాతి మసకబారుతుండటం ఆందోళనకర పరిణామం. నూతన విద్యావిధానం పేరుతో మూతబడిన బడులు మళ్లీ తెరుచుకోవాలని, చరిత్ర, విజ్ఞానశాస్త్రాలను పెంపొందించాలని, విద్యారంగం శాస్త్రీయ భావనలతో కొత్త పుంతలు తొక్కాలని, వేయి ఆలోచనలు వికసించి భావి తరాల ప్రగతికి బాటలు వేయాలని ప్రజలు కోరుకుంటున్నారు. ప్రజల జీవనోపాధికి గ్యారంటీ ఇచ్చే ఉద్యోగ, ఉపాధి రంగాలు కొత్త సంవత్సరంలోనైనా పూర్తిస్థాయిలో విరాజిల్లాలన్నది ప్రజల ఆకాంక్ష! గణాంకాల మాయాజాలం కాకుండా, తమ గౌరవాన్ని కాపాడే నిజమైన అభివృద్ధి జరగాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఆర్థిక సంస్కరణలతో ఇప్పటికే అరకొరగా మారిన కార్మిక హక్కులను లేబర్‌కోడ్‌లతో పూర్తిగా దిగమింగడానికి ప్రభుత్వం సిద్ధమైంది.

ఎపి రాజధాని అమరావతి నగర నిర్మాణం ఇంకా భూమి చుట్టే తిరుగోతంది. రెండేళ్లు కావస్తున్నా ఉన్న భూమితో సరిపెట్టుకోకుండా రియల్ వ్యాపారం వైపు చంద్రబాబు పరుగులు తీస్తున్నారు. వెనుకబడిన ప్రాంతాలకు నిధులు, పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల పునరావాసం వంటివి జవాబులేని ప్రశ్నలుగానే మిగిలాయి. ఈ వైఫల్యాలను ప్రశ్నించి, ప్రజలకు న్యాయం కోసం గళమిప్పే శక్తుల గొంతు నొక్కడానికి ప్రభుత్వం బరితెగించడం చూస్తున్నాం. ఇకపోతే దేశంలో దళితులు, ఆదివాసులు, మహిళలు ఎదుర్కొంటున్న దాడులకు ముగింపు పలికి, సమానత్వం నిజంగా అమలుకావాలన్నది ప్రజల ఆకాంక్ష. జల్, జంగల్, జమీన్‌పై కార్పొరేట్ ఆక్రమణలు ఆగాలి. అటవీ భూముల రక్షణ, గిరిజనుల హక్కుల పరిరక్షణ జరగాలి. పట్టణాల్లో కాలుష్యం, కొండల విధ్వంసం, ప్రక తి వనరుల దోపిడీ వంటివి కేవలం పర్యావరణ సమస్యలు కావు. ఇవి జీవన, సామాజిక న్యాయ సమస్యలు. సామాన్యులను పట్టం కట్టే పర్యావరణ న్యాయంవైపు దేశం మళ్లాల్సింది. దేశ ఎన్నికల పక్రియ నూతన ఏడాదిలోనైనా నిజమైన, నిష్పక్షపాతపు ప్రజాస్వామ్యంగా మార్చాలి. దొంగ ఓట్లను, చోరబాటుదారుల ఓట్లను తొలగించాల్సిందే. అలాగే ఉచిత పథకాలను తగ్గించి, అభివృద్ధికి నిధులు వెచ్చించాలి. అదేపనిగా లెక్కుకు మించి పెన్షన్లు, తెల్ల రేషన్ కార్డులను తొలగించాలి. కొత్త సంవత్సరం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ఆశావహ మలుపు తీసుకునేలా కార్యాక్రమాలను విస్తరించాలి. కేవలం పేదలకు మాత్రమే నేరుగా పథకాలు అందించాలి. దుబారా పథకాలను తగ్గించాలి. అప్పుడే దేశం బాబుపడగలదు.

# దలాల్ స్ట్రీట్‌కు యుఎస్ టారిఫ్‌ల దడ




- రూ.8 లక్షల కోట్ల సంపద ఆవిరి
- సెన్సెక్స్ 780 పాయింట్ల పతనం
- కొనసాగుతోన్న భౌగోళిక భయాలు
- రోజంతా అమ్మకాలే

ముంబయి : దేశీయ స్టాక్ మార్కెట్‌లు వరుసగా నాలుగో రోజూ భారీ నష్టాలను చవి చూశాయి. భారత్, చైనా వంటి దేశాలపై 500 శాతం సుంకాలు విధించేందుకు ఉద్దేశించిన బిల్లుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆమోదం తెలిపారనే రిపోర్టులు దలాల్ స్ట్రీట్‌ను దారుణంగా పడిపోయేలా చేశాయి. మరోవైపు వెనిజులాపై యుఎస్ ఉగ్రదాడి మరిన్ని భౌగోళిక ఆందోళనలకు దారి తీయొచ్చనే మదుపర్ల అంచనాలు ముంచాయి. దీనికితోడు విదేశీ మదుపర్ల అమ్మకాలు మరింత ఒత్తిడిని పెంచాయి. ఈ పరిణామాల మధ్య ఇటీవల ఎప్పుడూ లేని విధంగా భారత మార్కెట్లు కుప్పకూలాయి. ఒక్క పూటలో మదుపర్ల సంపద రూ.8 లక్షల కోట్లు పైగా హరించుకుపో యింది. బిఎస్ఇ సెన్సెక్స్ ఉదయం 84,778 నష్టాల్లో ప్రారంభం కాగా.. ఏదశలోనూ కోలుకోకపోగా రోజంతా అమ్మకాల ఒత్తిడిని చవి చూసింది. ఇంట్రాడేలో 84,110 కనిష్టానికి పడిపోయింది. తుదకు 780.18 పాయింట్లు లేదా 0.92 శాతం పతనమై 84,180.96కు దిగజారింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 263.9 పాయింట్లు లేదా 1.01 శాతం నష్టంతో 25,876.85కు పరిమితమ య్యింది. 2025 డిసెంబర్ 8 తర్వాత మార్కెట్లు అత్యధికంగా పడిపోవడం ఇదే తొలిసారి. గడిచిన నాలుగు సెషన్లలో సెన్సెక్స్ మొత్తంగా1600 పాయింట్లు, నిఫ్టీ 470పాయింట్ల చొప్పున క్షీణిం చాయి. నిఫ్టీలో మిడ్ క్యాప్ 1.96 శాతం,స్మాల్ క్యాప్1.99 శాతం చొప్పునపతనమయ్యాయి. అన్ని రంగాల సూచీలు ప్రతికూలతను ఎదుర్కొన్నాయి. లోహ సూచీ అత్యధికంగా 3 శాతం కోల్పోగా.. ఆయిల్ అండ్ గ్యాస్ 2.8 శాతం, పిఎస్‌యు బ్యాంకింగ్ 2 శాతం, ఐటి 1.9 శాతం చొప్పున కుదేలాయ్యా యి. ఒక్క సెషన్‌లోనే మదుపర్ల సంపద రూ.8.1 లక్షల కోట్లు తుడుచుకు పెట్టుకుపోవడంతో. బిఎస్ఇలో నమోదిత కంపెనీల మార్కెట్ కాపిటలైజేషన్ రూ.480 లక్షల కోట్ల నుంచి రూ.472 లక్షల కోట్లకు పడిపోయింది. సెన్సెక్స్ 30 సూచీలో ఎటెర్నల్, ఐసిఐసిఐ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, బిఇఎల్ మినహా మిగిలిన అన్ని స్టాక్స్ నేల చూపులు చూశాయి. హిందాల్కో ఇండిస్టీస్ 3.78 శాతం, జియో ఫైనాన్సీయల్ 3.57 శాతం, ఒఎన్‌జిసి 3.29 శాతం చొప్పున అత్యధికంగా నష్టపోయిన వాటిలో టాప్‌లో ఉన్నాయి. బిఎస్ఇలో 4,367 స్టాక్స్ ట్రేడింగ్ కాగా.. 1,039 సూచీలు రాణించగా.. 3,158 స్టాక్స్ పతనమయ్యాయి. మరో 170 స్టాక్స్ యథాతథంగా నమోదయ్యాయి. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్, చైనా, బ్రెజిల్ వంటి దేశాలపై 500 శాతం వరకు అదనపు సుంకాలు విధించడానికి వీలుగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 'శాంక్షనింగ్ ఆఫ్ రష్యా యాక్ట్ 2025' అనే బిల్లుకు గ్రీన్ సిగల్ ఇచ్చారు. ఇది భారత ఎగుమతిదారులు, ఇన్వెస్టర్లలో తీవ్ర ఆందోళన కలిగించింది. వెనిజులా అధ్యక్షుడు మదురోను అమెరికా దుర్మార్గంగా అరెస్ట్ చేయ డం అంతర్జాతీయంగా భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలను పెంచింది. ఈ వ్యవహారంపై వెనిజులాకు రష్యా, చైనా సహా పలు లాటిన్ అమెరికా దేశాలు మద్దతును ఇవ్వడంతో పరిస్థితులు మరింత తీవ్రతరం కావొచ్చనే ఆందోళనలు ఇన్వెస్టర్లలో పెరిగాయి.

దేశీయంగా దిగ్గజ సూచీలు రిలయన్స్ ఇండిస్టీస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ షేర్లు ఈ వారంలో 4 శాతం వరకు నష్టపోయాయి. ఇండెక్స్‌లో వీటి వాటా ఎక్కువ కావడంతో, ఈ షేర్ల పతనం మొత్తం మార్కెట్‌లను ఒత్తిడికి గురి చేశాయి. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు భారత స్టాక్ మార్కెట్ల నుండి తమ పెట్టుబడులను వెనక్కి తీసుకుంటున్నారు. జనవరి నెలలో ఇప్పటి వరకు సుమారు 694 మిలియన్ డాలర్ల విలువైన షేర్లను విక్రయించారు. భారత జిడిపి 2025-26లో 7.4 శాతం పెరగొచ్చనే అంచనాలు వేసినప్పటికీ.. ద్వితీయార్థంలో ఇది 6.9 శాతానికి పడిపోవచ్చనే రేటింగ్ ఎజెన్సీ అంచనాలు మార్కెట్లపై ప్రభావం చూపాయి. అంతర్జాతీయంగా జపాన్, చైనా, అమెరికా మార్కెట్లు బలహీనంగా ట్రేడింగ్ కావడం భారత మార్కెట్లను ఒత్తిడికి గురి చేశాయి.

## గ్రౌండ్ లెవెల్ లో ఏం జరుగుతుందో తెలుసా?

విజయవాడ, : కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత గ్రౌండ్ లెవెల్ రియాలిటీని చంద్రబాబుకు చేరకుండా కొందరు అడ్డుపడుతున్నారన్నవిమర్శలున్నాయి. తెలుగుదేశం పార్టీలో క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందన్నది పార్టీ నాయకత్వానికి తెలియడం లేదా అంటే లేదనే సీనియర్ నేతలు అంటున్నారు. క్షేత్ర స్థాయిలో బూత్ స్థాయిలో నియమించి నెలవారీ జీతాలు చెల్లించి పెట్టుకున్న వారు సయితం పెద్దగా యాక్టివ్‌గా లేరని సాక్షాత్తూ గోరంట్ల బుచ్చయ్య చౌదరి చెప్పడం పార్టీలో చర్చనీయాంశమైంది. చంద్రబాబు నాయుడు, లోకేశ్ లు కేవలం కేంద్ర రాష్ట్ర పార్టీ కార్యాలయంలోని మూడో అంతస్తు నుంచి వచ్చే నివేదికలను చూసి సంబపరపడుతున్నారని, కానీ గ్రౌండ్ లెవెల్లో జరుగుతున్న విషయాన్ని తెలుసుకోలేకపోతున్నారని కొందరు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలే సోషల్ మీడియా వేదికగా బయటపెడుతున్నారు.దీంతో పాటు అధికారులు తీసుకుంటున్నారో.. లేక మంత్రుల నిర్ణయమో తెలియదు కానీ..వైసీపీ నేతలకు, కాంట్రాక్టర్లకు పనులు బాగా ఈ కూటమి ప్రభుత్వంలో అవుతున్నా యన్న ఆవేదన కూడా కార్యకర్తల్లోనూ, నేతల్లోనూ ఉంది. ఆ విషయం కూడా తెలుగుదేశం పార్టీ అనుకూల మీడియాలో పుంఖాను పుంఖాలుగా కథనాలు వస్తున్నాయి. వైసీపీ ప్రభుత్వ హయాంలో పనిచేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తూ ఇప్పుడు టీడీపీ హయాంలో చేసిన పనులకు కాంట్రాక్టర్లకు చెల్లించకపోవడాన్ని వారు అభ్యంతరం చెబుతున్నారు. అసలు ప్రభుత్వంలో ఏం జరుగుతుందన్న ది చంద్రబాబుకు తెలిసి జరుగుతుందా? లేక తెలియక జరుగుతుం దా? అని నెట్టింట్లో కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు.ఇక తాజాగా తిరుమల వైకుంఠ ద్వార దర్శనాలకు తిరుమలకు వచ్చినప్పుడు వైసీపీ నేతలకు టీటీడీ అధికారులు ప్రత్యేక దర్శనాలు చేయించడం కూడా సోషల్ మీడియా వేదికగా కార్యకర్తలు ఫైర్ అవుతున్నారు. అసలు ప్రభుత్వం లో ఏం జరుగుతుంది? రాష్ట్రంలో జరుగుతున్న వాస్తవాలు చంద్రబా బు, లోకేశ్ కు చేరకుండా ఎవరైనా అడ్డుపడుతున్నారా?అన్న అనుమా నాలను కూడావ్యక్తం చేస్తున్నారు. చంద్రబాబు, లోకేశ్ లు క్యాడర్ కోసం, పార్టీ కోసం కష్టపడిన వారి కోసం నిచేస్తామంటుంటే అందుకు విరుద్ధంగా పనులు జరుగుతుండటం పట్ల కార్యకర్తలు, నేతల్లో అసం తృప్తి వ్యక్మవుతుంది. ఇప్పటికైనా చంద్రబాబు పాలనలో ఏం జరుగు తుందో సరి చూసుకోవాలంటూ కార్యకర్తలు కోరుతున్నారు.

## అచ్చెన్నకు షాక్..?



విజయవాడ: ఆంధ్రప్రదేశ్ మంత్రి అచ్చెన్నాయుడుకు పార్టీ నాయకత్వం షాక్ ఇచ్చింది. ఆఫ్కాఫ్ ఛైర్మన్ రాంప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏపీ మత్స్యకారుల ఫెడరేషన్ ఛైర్మన్ ఎన్నికలను మంత్రులు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్రలు సీరియస్ గా తీసుకున్నారు. అచ్చెన్నాయుడు కర్నూలు జిల్లాకు చెందిన నవీన్ పేరును ప్రతిపాదించారు. కొల్లు రవీంద్ర రాంప్రసాద్ కు మద్దతిచ్చారు. అయితే ఇరు వర్గాలు క్యాంప్ లను నిర్వహించడంతో పార్టీ నాయక త్వం దృష్టికి వచ్చింది.దీంతో తాము సూచించిన వారు మాత్రమే నామినేషన్ వేయాలని పార్టీ హైకమాండ్ సూచించింది. చివరకు ఆఫ్కాఫ్ ఛైర్మన్ గా రాంప్రసాద్ పేరును అధినాయకత్వం సూచించింది. దీంతో ఆయన ఒక్కరే నామినేషన్ వేశారు. రాంప్రసాద్ కడప జిల్లాకు చెందిన వారు. దీంతో అచ్చెన్నాయుడు మద్దతిచ్చిన నవీన్ నామినేషన్ వేయలేదు. పార్టీ హైకమాండ్ కొల్లు రవీంద్ర వైపు మొగ్గు చూపినట్లయింది.ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే మంత్రి వర్గ విస్తరణకు ముహూర్తం ఖరారు చేసినట్లు సమాచారం. అయితే ఇందులో కీలకమైన విషయం ఏంటంటే మంత్రిగా ఉన్న అచ్చెన్నాయుడును కేబినెట్ నుంచి తప్పించాలని నిర్ణయించుకున్నారని తెలిసింది. ఈ మేరకు పార్టీ వర్గాల్లో పెద్దయెత్తున ప్రచారం జరుగుతుంది. అయితే అదే సమయంలో అచ్చెన్నాయుడుకు కీలకమైన పదవి ఇవ్వాలని చంద్రబాబు నిర్ణయించారు.అదీ పార్టీ పరంగా పదవి ఇచ్చేందుకు సిద్ధమయినట్లు తెలిసింది. అచ్చెన్నాయుడును రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా చేయాలని చంద్రబాబు దాదాపుగా నిర్ణయించినట్లు తెలిసింది.అచ్చెన్నాయుడు సీనియర్ నేత. కొన్ని దశాబ్దాల నుంచి కింజారపు కుటుంబానికి టీడీపీతో అనుబంధం ఉంది. పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ, లేనప్పటికీ ఆ కుటుంబం వేరే పార్టీ వైపు చూడలేదు. శ్రీకాకుళం జిల్లాలో మాత్రమే కాకుండా ఉత్తరాంధ్రలోనూ టీడీపీకి మంచి పట్టున్న ఫ్యామిలీగా కింజారపు కుటుంబానికి పేరుంది. ఇప్పటికీ కేంద్రమంత్రివర్గంలో ఉన్న రామ్మోహన్ నాయుడుపై చంద్రబాబుకు కాని, లోకేశ్ కు కాని సదాభిప్రాయం ఉంది. ముఖ్యంగా లోకేశ్ కు రామ్మోహన్ నాయుడు సన్నిహితుడు కావడంతో పాటు ఎర్రన్నాయుడు కుమారుడిగా ఆయనకు కేంద్ర మంత్రి పదవి దక్కింది. రామ్మోహన్ నాయుడు ఎప్పుడూ జిల్లా రాజకీయాల్లో కానీ, ఇతర విషయాల్లోనూ జోక్యం చేసుకోరన్న పేరుంది.కానీ అచ్చెన్నాయుడు మాత్రం ఈ దఫా అనేక నియోజకవర్గాల్లో వేలు పెడుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. వివాదాలు కూడా చంద్రబాబుకు తలనొప్పిని తెచ్చిపెడుతున్నాయంటున్నారు. ఆప్కాఫ్ ఛైర్మన్ పదవి విషయంలో మంత్రులు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్రల మధ్య వివాదం కూడా ఈ నిర్ణయానికి కారణమంటున్నారు. ప్రస్తుతం వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్న అచ్చెన్నాయుడిని రాష్ట్ర పార్టీ అధ్యక్షుడిని చేస్తే సామాజికవర్గం పరంగా బీసీలకు ప్రాధాన్యత ఇచ్చినట్లవుతుందని, ప్రస్తుత అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్‌ను మంత్రివర్గంలోకి తీసుకునే అవకాశాలున్నాయంటున్నారు. దానివల్ల అచ్చెన్నాయుడుకు కీలకమైన పదవి ఇచ్చినట్లవుతుందని చంద్రబాబు భావిస్తున్నారంటు న్నారు. అదే సమయంలో భారీగా మంత్రివర్గంలో మార్పులు చేయాలని కూడా చంద్రబాబు నాయుడు భావిస్తున్నట్లు పార్టీ వర్గాల్లో పెద్దయెత్తున చర్చ జరుగుతుంది.

## ఎమ్మెల్యే వర్సెస్ ఎమ్మెల్సీ!

నెల్లూరు, : నెల్లూరు జిల్లా ఉదయగిరి టీడీపీలో అంతర్గత విభేదాలు పీక్ లెవల్‌కు చేరాయి. ఎమ్మెల్యే కాకర్ల సురేష్..మాజీ ఎమ్మెల్యే బొల్లినేని రామారావు ఎన్నికలప్పటి నుంచే ఉప్పు-నిప్పుగా ఉంటున్నారట. తనను బద్నామ్ చేయాలన్నదే బొల్లినేని టార్గెట్ అంటూ ఎమ్మెల్యే రగిలిపోతున్నారు.అవకాశం దొరికితే అడ్డంగా బుక్ చేసి తన ప్రతిష్టను దెబ్బతీసేందుకు కాసుకొని కూర్చున్నారని మండిపడుతున్నారు. గత ఎన్నికల్లో తనకు టికెట్ రాకుండా కుట్ర చేసిన నేతతో కలిసి బొల్లినేని..కొత్త జమ్మిక్కులకు తెరలేపారన్నది ఎమ్మెల్యే అలిగేషన్. అయితే ఇలాంటి వెన్నుపోటు రాజకీయాలకు భయపడేది లేదంటూ గట్టి రియాక్ట్ అవుతున్నారు ఎమ్మెల్యే.కుట్రలు చేస్తున్నదెవరైనా దూల తీరుస్తానంటూ వార్నింగ్‌లు ఇస్తున్నారు. మీ జాతకాలు తీసుకెళ్లి అధిష్టానం దగ్గర పెడతానంటూ హెచ్చరిస్తున్నారు. ఇలా ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే పొలిటికల్ ఫైట్ నడుస్తుండగానే..రీసెంట్‌గా ఈ ఎపిసోడ్‌లోకి ఓ లేడీ ఎంట్రీ ఇవ్వడం మరింత హాట్ టాపిక్‌గా మారింది. దీంతో ఇటు ఎమ్మెల్యే..ఇటు మాజీ ఎమ్మెల్యే..మధ్యలో లేడీ అన్నట్లుగా ఆసక్తికరంగా మారింది ఇష్యూ.గత ఎన్నికల్లో బొల్లినేని రామారావు ఎమ్మెల్యే టికెట్ ఆశించి భంగపడగా.. టికెట్ తెచ్చుకున్న కాకర్ల సురేష్ ఎమ్మెల్యేగా గెలిచారు. అప్పటి నుంచి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, బొల్లినేని రామారావు మధ్య అంతర్గతంగా గ్యాప్ నడుస్తూనే ఉందట. ఏదో ఒక ఘటనతో ఇద్దరి మధ్య అంతర్గత విభేదాలు అప్పు డప్పుడు బయటపడుతూనే ఉన్నాయట.ఇటీవల ఉదయగిరి నియోజకవర్గంలో కోట్ల రూపాయల నిధులతో రోడ్ల నిర్మాణ పనులు చేపట్టారు. ఆ పనులను ఇతర ప్రాంతాలకు చెందిన కాంట్రాక్టర్లకు అప్పగించారు ఎమ్మెల్యే. ఆ కాంట్రాక్టర్లను బొల్లినేని రామారావు వర్గం బెదిరించిందనే ఆరోపణలున్నాయి. ఈ క్రమంలోనే ఇటీవల అభివృద్ధిని అడ్డుకుంటే..తాటతీస్తా..! తొక్కుకుంటూ వెళ్తా..అంటూ.. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కామెంట్స్ చేశారట.బొల్లినేని రామారావును ఉద్దేశించే ఎమ్మెల్యేలా ఇలా మాట్లాడారన్న చర్చ ఉండనే ఉంది. అంతేకాదు గత ఎన్నికల్లో తనకు టికెట్ రాకుండా వ్యతిరేకంగా పనిచేసిన బొబ్బూరు వెంగళరావును..బొల్లినేని దగ్గర చేర్చుకుని కుట్రలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు ఎమ్మెల్యే.అయితే ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే మధ్య విభేదాలు రచ్చకెక్కి చర్చకు దారితీస్తున్న వేళ..ఈ ఎపిసోడ్‌లోకి వెంగమాంబ అనే మహిళ ఎంట్రీ ఇచ్చింది. ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌పై ఆమె ఆరోపణలు చేసిన వీడియో వైరల్ అయింది. కాకర్ల సురేష్‌ను సాఫ్ట్‌వేర్ ఉద్యోగం ఇప్పించుమని అడిగితే..నీకు ఉద్యోగం కంటే రాజకీయాలే బాగా సూట్ అవుతాయని ఆశ కల్పించారని చెప్పింది. ఇప్పుడేమో పాలిటిక్స్ నీకెందుకు హ్యాపీగా వ్యాపారం చేసుకో అంటూ మోసం చేశారని వెంగమాంబ ఆరోపించింది. ఆమె ఆరోపణలను ఎమ్మెల్యే కాకర్ల సురేష్..కొట్టి పారేశారు. కొందరు టీడీపీ నేతలే తనపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. మహిళలను పురమాయించి వీడియోలు చేయించి కుట్ర చేస్తున్నారని ఫైరయ్యారు.

## నిర్వాసితులను ముంచడానికేనా..?



వచ్చే సంవత్సరం జరిగే గోదావరి పుష్కరాల్లోగా అంటే మార్చి నెలకల్లా పోలవరం ప్రాజెక్టు జాతికి అంకితం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించారు. పోలవరం ప్రాజెక్టును సందర్శించిన ఆయన మీడియాతో కొన్ని విషయాలు ప్రస్తావించారు కానీ ఇంకొన్ని కీలకాంశాలు విస్మరించడం విస్తుగొలుపుతోంది. సర్వస్వం కోల్పోతున్న నిర్వాసితులకు న్యాయమైన పరిహారం, పునరా వాసం లభించని దుస్థితి ఇప్పటికీ కొనసాగడం అత్యంత విచారకరం.

**రెండు దశల మాట నిర్వాసితులను ముంచడానికేనా..!:** జలయజ్ఞంలో పోలవరం ప్రాజెక్టు ప్రతిపాదించినపుడు ఒకటే దశ. కానీ రాష్ట్ర విభజన చట్టందాన్ని జాతీయ ప్రాజెక్టుగా పేర్కొనడంతో నిర్మాణ బాధ్యత కేంద్రానిదయ్యింది. నరేంద్రమోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం మొదటంతా కేవలం ఇరిగేషన్ కాంపొనెంట్ మాత్రమే బాధ్యతని, అంటే డ్యాం, ప్రధాన కాలువల నిర్మాణమేనని బుకాయించి, పునరావాస పునర్నిర్మాణ (ఆర్అండ్ ఆర్) విషయాన్ని దాటవేస్తూ వచ్చింది. ఆతరువాత ప్రాజెక్టును రెండు దశలుగా మార్పించింది. డ్యాం 41.15 మీటర్ల ఎత్తు వరకు మొదటి దశగానూ, పూర్తి రిజర్వాయర్ మట్టం 45.72 మీటర్లు రెండోదశ అన్నారు. రాష్ట్రంలో అధికార పార్టీలు మారినా అప్పుడు, ఇప్పుడూ కేంద్రం కనుసన్నల్లో నడుచుకుంటున్నవే కనుక తలాడించాయి. అయితే, డ్యాం నిర్మాణం విషయంలో మాత్రం ఇది వర్తించదనీ, నిర్మాణం మొత్తం ఒకటిగానే పూర్తవుతుందని అప్పటి, ఇప్పటి ముఖ్యమంత్రులు చెబుతున్నారు. కాబట్టి నిర్వాసితులను పొమ్మనకుండా పొగబెట్టిన చందంగా రిజర్వాయర్‌లో నీరు నింపి వెళ్లగొట్టడానికే ఈ కుట్ర.

అందుకనే దశ లవారీ కాకుండా పూర్తి ఎత్తు వరకూ ఆర్ ఆండ్ ఆర్ మొదట పూర్తి చేశాకనే ప్రాజెక్టు నిర్మాణం అని నిర్వాసితులు ఘోష పెడుతున్నారు. మొదటి దశకు సంబంధించిన 41.15 మీటర్ల పరిధిలోని నిర్వాసితులకు 2027 జనవరికల్లా పునరావాసం పూర్తి చేయనున్నట్లు బుధవారంనాడు ముఖ్యమంత్రి చెప్పారు. ఆ లెక్కలు చూసినా మొదటి దశకు సంబంధించిన ఆర్అండ్ఆర్ అమలు సైతం ఇంకా ఆమడదూరంలో వుందని తేటతెల్లమవుతోంది.

**బాధితులను కలిసి పలకరించలేరా:** ప్రాజెక్టు పూర్తయి అన్ని ప్రాంతాలకు నీరు అందించడం మునక ప్రాంతంలో 1.20 లక్షల కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారమైతేనే సాధ్యమవుతుంది. నిర్వాసితులకు భూమికి భూమిగానీ, ఇల్లు కట్టించడంగానీ, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలుగానీ జరగలేదు. కట్టించిన కాలనీల్లో వర్షం వస్తే ఇళ్లు కారుతున్నాయి. శ్మశానాలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రార్థనా స్థలాల వంటివేవీ లేవు. 1986లో ఒకసారి, 2022లో మరోసారి వచ్చిన వరద ప్రభావ ప్రాంతాలను పరిశీలిస్తే మునక ప్రాంతంలో జరిగిన కాంటూరు సర్వే, తరువాత చేపట్టిన లైడార్ సర్వే ఏదీ వాస్తవాలను వెల్లడించడం లేదని రుజువైంది. తాజాగా నిర్వాసితుల బ్యాంకు ఎకౌంట్లలో జమచేస్తున్న పరిహారం, ఆర్అండ్ఆర్ ప్యాకేజీ 2017కు ముందు అంచనాల ప్రకారం నిర్ణయించినవి కావడం గమనార్హం. 2017తర్వాత డ్యామ్ అంచనాలు రెండుసార్లు సవరించారు కానీ నిర్వాసితులకు మాత్రం పాత ప్యాకేజిలే! పెళ్లయిన యువతులకు పునరావాస ప్యాకేజీ ఇవ్వడం లేదు. పురుషులతో సమానంగా క్ష్మలకు కూడా ప్యాకేజీ అమలు చేయాలి కదా! నాటి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ రూ.10లక్షలకు పెంచుతున్నట్లు ప్రకటించినా అది అమలు కు నోచుకోలేదు. ఈ ప్రభుత్వం అయినా ప్యాకేజీ తాజా ధరలకు అనుగుణంగా సవరించి పెంచి ఇస్తుందేమోనని నిర్వాసితులు ఆశిస్తు న్నారు.కానీ ముఖ్యమంత్రి వాటి ఊసే ఎత్తుకోలేదు. పర్యటనలో డ్యామ్ నిర్మాణ పనులను ఆమూలాగ్రంపరిశీలించిన ఆయనముంపు ప్రాంతా లను, పునరావాస కాలనీలను కూడా సందర్శిస్తే బాగుండేది. అక్కడి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటే వాటిని సత్వరం పరిష్కరి ంచడానికి, అనేక అవకతవకలను, సర్వేలో జరిగిన పొరపాట్లను సరిదిద్దడానికి అవకాశం వుండేదని ప్రాజెక్టు బాధితుల భావన.

కాంట్రాక్టర్లపై వారికీ వీరికీ ఎంత ప్రేమో..: డయాఫ్రం వాల్‌ను నాణ్యంగా నిర్మించనందున వరదలకు దెబ్బతిన్నది. విదేశీ నిపుణులు సైతం దీన్ని నిర్ధారించారు కానీ వారిచ్చిన నివేదికను బహిరంగపర్చలేదు. మరమ్మతులకు అదనంగా రూ.900 కోట్లు ఇచ్చారేతప్ప డయాఫ్రం వాల్ దెబ్బతినడానికి కారణమైన కాంట్రాక్టర్లపై ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. నిర్మాణంలో అవకతవకలను సరిచేయడానికి భవిష్యత్‌లో డ్యాం భద్రతకు అవసరమైన చర్యలను పారదర్శకంగా తీసుకోవాలి. కానీ డయాఫ్రం వాల్ దెబ్బతిన్నా కనిపెట్టలేకపోయారని, గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ఆరేడు సంవత్సరాలు ఆలస్యం అవుతోందని సిఎం చంద్రబాబు చెప్పారే తప్ప అందుకు కారణమైన కాంట్రాక్టర్, ఆనాటి పనులు సర్టిపై చేసిన ఉన్నతాధికారులు, గత ప్రభుత్వంలో ఈ అంశాల్లో నిర్ణయాలు చేసినవారిపై ఎలాంటి చర్యలనూ వెల్లడించలేదు.

**వాస్తవమేమిటో చెప్పేస్తే సరి:** రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని ఆంధ్రప్రదేశ్‌ముఖ్యమంత్రితో ఏకాంతంగా మాట్లాడి ఆపివేయించానని, అందువల్లే పనులు నిలిచిపోయాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆ రాష్ట్ర అసెంబ్లీలో ప్రకటించారు. తెలంగాణ ముఖ్యమంత్రి ప్రకటనపై చంద్రబాబు నాయుడు స్పందించి వాస్తవం వెల్లడించాలని ప్రజలు కోరుకుంటున్నారు. విదేశీ పర్యటన నుండి వచ్చిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ త్వరలోనే అన్ని విషయాలూ చెబుతానన్నారు. ప్రపంచ తెలుగు మహాసభల్లో జల వివాదాల గురించి ప్రస్తావించినా అప్పుడేమీ చెప్పలేదు. నీటి విషయంలో రాజకీయాలు చేయకూడదని, రాయలసీమ ఎత్తిపోతలపై ఇష్టానుసారం మాట్లాడుతున్నారని సిఎం అన్నారు. ఒక అబద్ధం చెబితే నిజం అయిపోతుందా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారే తప్ప తెలంగాణ సిఎంతో ఆర్ఎల్ఐ గురించి ఏం మాట్లాడారో వాస్తవం చెప్పేస్తే సరిపోతుంది కదా...!

# దోమలపై హైటెక్ యుద్ధం



కర్నూలు, : ప్రజారోగ్యానికి పెను సవాల్ విసురుతున్న దోమలపై హైటెక్ యుద్ధానికి ఏపీ ప్రభుత్వం సిద్ధమైంది. దోమల నియంత్రణ కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సేవలు ఉపయోగించనుంది. ఏఐ ఆధారంగా పనిచేసే స్మార్ట్ మస్కిటో సర్వేలెన్స్ సిస్టమ్ ద్వారా దోమలను కట్టడి చేయాలని భావిస్తోంది. ఇందులో భాగంగా తిరుపతిలో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ విధానాన్ని పరిశీలించనున్నారు. అక్కడ వచ్చే ఫలితాల ఆధారంగా మరిన్ని నగరాలకు విస్తరించాలనే ఆలోచనలో ఏపీ ప్రభుత్వం ఉంది. తిరుపతిలో ప్రైవేట్ సంస్థకు ఈ పనులు అప్పగించనున్నారు.దోమలు.. పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా.. ప్రతి ఒక్కరినీ వేధిస్తున్న సమస్య. ప్రజారోగ్యానికి ప్రధాన సవాలు విసురుతున్నవి దోమలే.. ఈ నేపథ్యంలో దోమలపై హైటెక్ యుద్ధానికి ఏపీ ప్రభుత్వం సిద్ధమైంది. టెక్నాలజీ సాయంతో దోమలకు చెక్ పెట్టాలని భావిస్తోంది. అందులో భాగంగా కృత్తిమ మేధ ఆధారంగా పనిచేసే స్మార్ట్ దోమల నిఘా వ్యవస్థ (స్మార్ట్ మస్కిటో సర్వేలెన్స్ సిస్టమ్) అందుబాటులోకి తెస్తోంది ఏపీ ప్రభుత్వం. ఆధ్యాత్మిక నగరం తిరుపతిలో తొలుత ఈ విధానాన్ని ప్రయోగాత్మకంగా పరిశీలించనున్నారు. ఇక్కడ వచ్చే ఫలితాల ఆధారంగా రాష్ట్రంలోని ఇతర ప్రధాన నగరాలకు ఈ స్మార్ట్ మస్కిటో సర్వేలెన్స్ సిస్టమ్ విస్తరించే ఆలోచనలు చేస్తున్నారు.స్మార్ట్ మస్కిటో సర్వేలెన్స్ సిస్టమ్‌లో భాగంగా తొలుత ముందుగా నిర్ణయించిన కొన్ని ప్రాంతాలలో ఐవోటీ పరికరాలు ఏర్పాటు చేస్తారు. ఈ పరికరాలు ప్రత్యేకమైన వాసన కలిగి ఉంటాయి. ఫిరమోన్ సాయంతో ఈ ప్రత్యేక వాసన వచ్చేలా అధికారులు వీటిని రూపొందించారు. దీంతో దోమలను ఇవి సులువుగా ఆకర్షిస్తాయి. దీని ద్వారా ఆ ప్రాంతంలో దోమల సాంద్రత ఎలా ఉంది.. అవి ఏ జాతి దోమలు, వాటి లింగం ఏంటనే వివరాలను ఈ ఐవోటీ పరికరాలు గుర్తిస్తాయి. ఈ సమాచారాన్ని వెంటనే సెంట్రల్ డ్యాష్ బోర్డుకు పంపిస్తుంది. ఈ డ్యాష్ బోర్డు.. ఏఐ సాయంతో ఈ వివరాలను విశ్లేషించి.. ఆ ప్రాంతంలో దోమల తీవ్రత ఎలా ఉందనే దానిపై అధికారులను అప్రమత్తం చేస్తుంది. ఆ తర్వాత దోమల నియంత్రణ కోసం డ్రోన్ల సాయంతో మందులను పిచికారీ చేసేలా ప్రణాళికలు రచించారు.మరోపతి తిరుపతిలో దోమలు అధికంగా ఉండే 250 హాట్‌స్పాట్లు గుర్తించారు. వీటిలోని కొన్ని ప్రాంతాలలో జాప్ ట్రాపులు, ఐవోటీ సెన్సార్లు ఏర్పాటు చేయనున్నారు. 20 లక్షలతో నాలుగుచోట్ల ఈ పరికరాలను ఏర్పాటు చేయనున్నారు. అలాగే తిరుపతిలో ఈ పనులను ఓ ప్రైవేట్ సంస్థకు అప్పగించనున్నారు. ఈ నాలుగుచోట్ల వచ్చే ఫలితాల ఆధారంగా తిరుపతి మొత్తం ఈ సేవలు విస్తరించే ఆలోచనలో అధికారులు ఉన్నారు. ఈ స్మార్ట్ మస్కిటో సర్వేలెన్స్ సిస్టమ్‌ను తిరుపతితో పాటుగా విశాఖ, విజయవాడ, కర్నూలు, కాకినాడ, నెల్లూరు, రాజమండ్రి ప్రాంతాల్లో అమలు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉంది.

# ఏప్రిల్ 1 నుంచి రైల్వే జోన్...

విశాఖపట్టణం, : దక్షిణ కోస్తా జోన్ కార్యకలాపాలకు సంబంధించి కీలక ముందడుగు పడుతోంది. విశాఖపట్నం కేంద్రంగా ఏర్పాటవుతున్న జోన్ కార్యకలపాలు ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమయ్యే అవకాశం ఉందని చెబుతున్నారు. దక్షిణ మధ్య రైల్వే అధికారులకు సమాచారం వచ్చినట్లు తెలుస్తోంది. ఏప్రిల్ 1న కొత్త రైల్వే జోన్‌కు అపాయింటెడ్? డేగా ప్రకటించబోతున్నారట. ఈ నెలాఖరుకు ప్రకటన వస్తుందని చెబుతున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రజలు, ముఖ్యంగా ఉత్తరాంధ్రవాసుల కల నెరవేరబోతోంది. కొత్త రైల్వే జోన్‌కు సంబంధించి అపాయింటెడ్ డేకు ముహూర్తం ఫిక్స్ చేసినట్లు తెలుస్తోంది. అన్నీ కుదిరితే ఏప్రిల్ 1 నుంచి కొత్త రైల్వేజోన్ కార్యకలాపాలు ప్రారంభించాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. సికింద్రాబాద్ కేంద్రంగా ఉన్న దక్షిణ మధ్య రైల్వే విభజన ప్రక్రియలో భాగంగా.. ఆరు డివిజన్లు విడిపోతున్నాయి. దక్షిణ మధ్య రైల్వే జోన్‌లో సికింద్రాబాద్, హైదరాబాద్, నాందేడ్‌లు మాత్రమే ఉంటాయి. కొత్తగా దక్షిణ కోస్తా జోన్ ఏర్పాటు కాబోతోంది.. అందులో కొత్తగా ఏర్పడే విశాఖపట్నం డివిజన్, తూర్పుకోస్తా జోన్‌లో కొంతభాగం, విజయవాడ, గుంటూరు, గుంతకల్లు కలిపి ఉంటాయి.కొత్తగా ఏర్పాటవుతున్న రైల్వే జోన్‌కు ఏప్రిల్ 1న అపాయింటెడ్ డేగా ప్రకటించే అవకాశం ఉందంటున్నారు. ఇప్పటి నుంచి చూస్తే ఆరు వారాల సమయం ఉంది.. మరి అంత తక్కువ సమయం సరిపోతుందా అనే అంశంపై కూడా తెరపైకి వచ్చింది. త్వరలోనే దీనిపై ఓ క్లారిటీ వస్తుందని.. ఈ నెలాఖరు లోపు కొత్త జోన్ అపాయింటెడ్ డేపై నోటిఫికేషన్ వస్తుందని భావిస్తున్నారు. రైల్వే బోర్డుకు తొమ్మిది నెలల క్రితమే డివిజన్ల వారీగా విభజన ప్రక్రియతో పాటుగా మిగిలిన అంశాలపై డీపీఆర్ పంపించారు. ఈ మేరకు విభజన ప్రక్రియను చేపట్టారు. ఈ నెలలోనే అపాయింటెడ్ డే ప్రకటిస్తారని భావిస్తున్నారు.కేంద్రం ఆంధ్రప్రదేశ్ విభజన సమయంలో విశాఖపట్నం కేంద్రంగా కొత్తగా రైల్వే జోన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చింది. గత పదేళ్లుగా కొత్త రైల్వే జోన్‌ను ఏర్పాటు చేయాలని రాష్ట్రం నుంచి వినతులు అందజేశారు. గతేడాది ఫిబ్రవరి నెలలో కేంద్ర కేబినెట్ కొత్త రైల్వే జోన్‌కు ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి కొత్త రైల్వే జోన్‌కు జీఎంతో పాటుగా అవసరమైన అధికారుల్ని, మిగిలిన కసరత్తును చేపట్టింది. ఈ మేరకు అవసరమైన సరిహద్దుల్లో మార్పులు చేర్పులు, రైళ్ల నిర్వహణ, ఆదాయ వ్యయాలు వంటి అంశాలపై కసరత్తు చేశారు. ఇప్పుడు అపాయింటెడ్ డేను ప్రకటించే దిశగా అడుగులుపడుతున్నాయి. అలాగే ఆయా డివిజన్లలో మార్పులు, చేర్పులు చేయనున్నారు. విశాఖపట్నంలో దక్షిణ కోస్తా రైల్వే జోన్ జీఎం తాత్కాలిక కార్యాలయాన్ని సిరిపురంలో ఉన్న డెక్ భవనంలో ఏర్పాటు చేస్తున్నారు. అక్కడ రెండు అంతస్తుల్ని లీజు కింద తీసుకున్నారు. అలాగే దక్షిణ కోస్తా రైల్వే జోన్ శాశ్వత ప్రధాన కార్యాలయం పనులు కూడా వేగవంతం అయ్యాయి. ముడసర్లోవలో ఏపీ సర్కార్ భూమిని కేటాయించగా.. అక్కడ పనులు ప్రారంభం అయ్యాయి.. గతేడాది జనవరిలో ప్రధాని మోదీ ఈ పనులకు వర్చువల్ ద్వారా శంకుస్థాపన చేశారు. మొత్తం 54 ఎకరాలను కార్యాలయం కోసం కేటాయించారు. రూ.192 కోట్లతో పరిపాలనా భవనానికి ఖర్చవుతుందని అంచనా వేశారు.. 12 అంతస్తుల్లో భవనం నిర్మిస్తున్నారు.

# రాజకీయామా నీదే పార్టీ

హైదరాబాద్, : తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు రాష్ట్ర రాజకీయాల్లో అత్యంత విచిత్రమైన , ఆసక్తికరమైన సమీకరణాలకు తెరలేపాయి. సిద్ధాంతపరంగా బద్ధశత్రువులుగా కనిపించే పార్టీలు క్షేత్రస్థాయిలో అధికారం కోసం చేతులు కలపడం 'అవకాశవాద రాజకీయం'గా కనిపిస్తున్నా, దీని వెనుక లోతైన వ్యూహాలు దాగి ఉన్నాయి. మున్సిపల్ ఎన్నికల్లో పార్టీల కంటే స్థానిక గెలుపు గుర్రాలే కీలకం కావడంతో చాలా చోట్ల అనూహ్య పొత్తులు కనిపించాయి. బీజేపీ-కాంగ్రెస్, బీఆర్ఎస్-బీజేపీ వంటి అసంభవమైన కలయికలు కొన్ని మున్సిపాలిటీల్లో అధికార పీఠాలను కైవసం చేసుకున్నాయి. నిజామాబాద్ వంటి చోట్ల కాంగ్రెస్-మజ్లిస్ జతకట్టడం గమనార్హం. రాష్ట్ర స్థాయిలో నాయకులు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నా, స్థానిక కౌన్సిలర్లు మాత్రం తమ ఉనికిని కాపాడుకోవడానికి పార్టీల మధ్య ఉన్న గీతలను చెరిపివేశారు.బీఆర్ఎస్ నేత హరీష్ రావు వంటి వారు ఇతర పార్టీల అనైతిక పొత్తులపై విమర్శలు గుప్పిస్తున్నప్పటికీ, స్థానిక సమీకరణాలు ఎప్పుడూ భిన్నంగానే ఉంటాయి. గ్రామీణ , పట్టణ స్థానిక సంస్థల్లో నాయకత్వం వ్యక్తిగత ప్రాబల్యంపై ఆధారపడి ఉంటుంది. అసెంబ్లీ లేదా పార్లమెంట్ ఎన్నికల నాటికి ఈ సమీకరణాలు మారిపోయి, మళ్ళీ ఆయా పార్టీల అధిష్టానాల ఆదేశాల మేరకు రాజకీయాలు నడుస్తాయి. అయితే ఈ మున్సిపల్ ఎన్నికలు పార్టీల మధ్య ఉన్న రాజకీయ అంటరానితనం పోయిందని స్పష్టం చేశాయి.ఈ ఎన్నికల తర్వాత అత్యంత ఆసక్తికరమైన చర్చ బీజేపీ – బీఆర్ఎస్ పొత్తు గురించి మొదలైంది. కాంగ్రెస్ పార్టీని ఎదుర్కోవాలంటే ఈ రెండు పార్టీలు కలవడం ద్వారా ఓటు బ్యాంక్ ఏకీకరణ జరుగుతుందని ఒక వర్గం అభిప్రాయపడుతోంది. ముఖ్యంగా గత అసెంబ్లీ ఎన్నికల్లో ఈ రెండు పార్టీల ఓట్ షేర్ కలిపితే అది అధికార పార్టీ కంటే ఎక్కువగా ఉండటమే ఈ చర్చకు ప్రధాన కారణం. కాంగ్రెస్‌ను బలహీనపరచడానికి ఈ రహస్య లేదా బహిరంగ పొత్తు మున్సిపల్ స్థాయి నుండి రాష్ట్ర స్థాయికి వెళ్లే అవకాశం ఉందా అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న.బీజేపీకి పట్టణ ప్రాంతాల్లో, బీఆర్ఎస్‌కు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పట్టును కలిపితే బలమైన శక్తిగా ఎదగవచ్చని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను ఒంటరిగా ఎదుర్కోవడం కంటే, ఉమ్మడి శత్రువును ఓడించడానికి రెండు పార్టీలు చేతులు కలపడం వ్యూహాత్మకంగా లాభిస్తుంది. అయితే, ఈ పొత్తు వల్ల ఇరు పార్టీల సిద్ధాంతాలకు తూట్లు పొడిచినట్లవుతుందనే భయం కూడా నాయకత్వాల్లో ఉంది. మైనారిటీ ఓట్లు కోల్పోతామనే భయం బీఆర్ఎస్‌కు ఉంటే, హిందుత్వ ఓటు బ్యాంకులో చీలిక వస్తుందేమోనన్న ఆందోళన బీజేపీలో ఉంది.రాబోయే రోజుల్లో ఈ రెండు పార్టీలు పొత్తుల గురించి ఆలోచన చేసే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఎందుకంటే, తెలంగాణలో కాంగ్రెస్‌ను ఒంటరిగా ఢీకొట్టడం ప్రస్తుత పరిస్థితుల్లో కష్టతరమని ఈ మున్సిపల్ ఫలితాలు నిరూపించాయి. రాష్ట్ర స్థాయి రాజకీయం ఎప్పుడూ అధికారం చుట్టూనే తిరుగుతుంది కాబట్టి, భవిష్యత్తులో బీజేపీ-బీఆర్ఎస్ కలిసి పనిచేయడం అనేది అసాధ్యమేమీ కాదు. అయితే అది బహిరంగ పొత్తుగా ఉంటుందా లేదా లోపాయికారి ఒప్పందంగా ఉంటుందా అనేది కాలమే నిర్ణయించాలి.

# కొత్త బాధ్యతలతో జేడీ

ఒంగోలు, : జేడీ లక్ష్మీనారాయణ.. తెలుగు ప్రజలకు పరిచయం అక్కరలేని పేరు. ఉమ్మడి రాష్ట్రంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డి మరణానంతరం అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం వైఎస్సార్ కొడుకు, మాజీ సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిపై పెట్టిన అక్రమాస్తుల కేసు విచారణతో సీబీఐ డైరెక్టర్‌గా జేడీ లక్ష్మీనారాయణ గుర్తింపు పొందారు. తర్వాత ఉద్యోగం నుంచి స్వచ్ఛంద రిటైర్మెంట్ తీసుకున్న ఆయన రాజకీయాల్లోకి వచ్చారు. పార్టీ పెట్టారు. 2019 ఎన్నికల్లో పార్టీ తరఫున అభ్యర్థులను నిలిపి పోటీ చేశారు. కానీ అప్పటి వైసీపీ ధాటికి ఒక్క సీటు కూడా గెలవలేదు. తర్వాత విశ్లేషకుడిగా, మోటివేటర్‌గా కొనసాగుతూ వచ్చారు. మహారాష్ట్ర కేడర్ ఐపీఎస్ అయిన లక్ష్మీనారాయణ ఇప్పుడు కొత్త ఉద్యోగంలో చేరారు. మేఘా ఇంజినీరింగ్ అనుబంధ సంస్థ ఈవీ ట్రాన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో ఆపరేషన్స్ వైస్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ నియామకాన్ని సంస్థ లింక్డ్‌ఇన్‌లో ప్రకటించింది.ఎన్ఐటీ వరంగల్‌లో మెకానికల్ ఇంజినీరింగ్ బీటెక్, ఐఐటీ మద్రాస్‌లో ఎంటెక్ పూర్తి చేసిన ఆయన అశోక్ లేల్యాండ్ ఆర్ అండ్ డీలో కెరీర్ ప్రారంభించారు. 1990 బ్యాచ్ మహారాష్ట్ర కేడర్ ఐపీఎస్‌గా ముంబైలో అడిషనల్ డైరెక్టర్ జనరల్‌గా ఉద్యోగ విరమణ చేశారు. 2006?13 మధ్య సీబీఐలో జగన్ అక్రమాస్తుల కేసు సహా హై-ప్రొఫైల్ దర్యాప్తులు చేపట్టారు.పదవీవిరమణ తర్వాత జనసేన పార్టీ తరఫు విశాఖపట్నం ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. 2023లో జై భారత్ నేషనల్ పార్టీ స్థాపించారు. తూర్పు గోదావరి ధర్మవరంలో పొలం కౌలుకు తీసుకొని వ్యవసాయం కూడా చేశారు. కుమారుడు ఆల్ ఇండియా సర్వీసులో పనిచేస్తున్నారు.హైదరాబాద్ కేంద్రంగా పనిచేసే ఈవీ ట్రాన్స్ దేశంలోనే అతిపెద్ద ఎలక్ట్రిక్ బస్ ఆపరేటర్.



తెలంగాణ ఆర్టీసీ ఒలెక్ట్రా బస్సులు, ముంబై, పుణే, గోవాలోని వాహనాలు తయారు చేస్తుంది. లక్ష్మీనారాయణ ఆర్థిక, కార్యాంగ నిర్వహణ అనుభవం సంస్థ విస్తరణకు ఉపయోగపడుతుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఇదిలా ఉంటే.. ఇటీవల లక్ష్మీనారాయణ భార్య ఆన్‌లైన్ ట్రేడింగ్ స్కామ్‌లో రూ.2.58 కోట్లు కోల్పోయారు. లాభాలు హామీ ఇచ్చి మోసం చేసినవారిపై జనవరిలో సైబర్ క్రై మ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# వన్యప్రాణులను కాపాడుకుందాం



ఇటీవల పెద్దపులుల జనావాసాల్లోకి వచ్చి హడలెత్తించాయి. అడపాదడపా చిరుతలు వస్తూనే ఉన్నాయి. అక్కడక్కడా ఎలుగుబంట్లు దాడి చేస్తున్నాయి. కొన్ని జిల్లాల్లో అడవిపందులు, జింకలు పంటలపై దాడులు చేస్తున్నాయి. ఏనుగులు కూడా పంటలను ధ్వంసం చేస్తున్నా యి. ఇకపోతే కోతుల దాడికి హద్దే లేకుండా పోయింది. ఇలా ఇవన్నీ జనావాసాల్లో ఎందుకు వస్తున్నాయో జనాలు ఆలోచించడంలేదు. ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. ఇవన్నీ ఇలా జనావాసాల మీద పడడానికి కారణం మనమే. అడవులను, కొండలను ధ్వంసం చేసిన పాపానికి భయాన్ని అనుభవిస్తున్నాం. ఇప్పటికీ ఈ విధ్వంసం ఆగడం లేదు. ఆపాలన్న ఆలోచన రావడం లేదు. మనమే ప్రకృతిని ఇలా విధ్వంసం చేస్తూ పోతే ఇకముందు తరాలు ఇంతకు మించి దారుణా లు ఎదదుర్కోక తప్పదు. వానరాలు ఊళ్లమీద పడి విధ్వంసం సృష్టిస్తు న్నాయి. ప్రకృతి ఒడిలో ప్రశాంతంగా సంచరించే పులులు, చిరుతలు, ఏనుగులు, ఎలుగుబంట్లు వంటి వన్యమృగాలు ఇవాళ మన గడప వరకూ వచ్చేస్తున్నాయి. వన్య ప్రాణులు అడవి దాటి, జనారణ్యంలోకి రావడానికి ప్రధాన కారణం? మనం అడవిగా భావిస్తున్న ప్రాంతంలో అవి జీవించలేకపోవడం. వాటికి కావాల్సిన ఆహారం, నీరు సమృద్ధిగా వుంటే, అవి బిక్కుబిక్కుమంటూ రోడ్ల మీదకు రావు. మనిషిలోని నాగరిక లాభాపేక్ష వృక్ష, జంతు, పక్షి జాతుల క్షీణతకు దారితీస్తోంది. పర్యావరణ పరిరక్షణలో అడవుల పాత్ర కీలకం. కానీ, భారతదేశంలో జనాభా విస్ఫోటనం వల్ల వ్యవసాయాభివృద్ధి, పారిశ్రామికీకరణ, నగరీకరణ, భారీ నీటిపారుదల ప్రాజెక్టులు, జలవిద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణం, రోడ్లు, రైలు మార్గాల అభివృద్ధి వంటి కార్యకలాపాలతో అడవుల విస్తీర్ణం క్రమంగా తగ్గుతోంది. ఫలితంగా పర్యావరణ సమతుల్యత లోపిస్తోంది. వన్య మృగాలను చూసినప్పుడు, వాటిని హింసించకుండా అధికారులకు తెలియజేసే ప్రయత్నాలు రావాలి. గ్రామాల్లో చైతన్య కార్యక్రమాలు నడపాలి. సంబంధిత ప్రభుత్వ శాఖలు సరైన సమయంలో సరైన చర్యలు తీసుకోవడం, ప్రజలు ఆత్మరక్షణ చేసుకుంటూనే, హింసకు దూరంగా ఉండి అధికారులకు సమాచారం అందించడం అత్యవసరం. కేరళలో 'వన్యమృగ బీటర్లు' వంటి స్వచ్ఛంద సంఘాలు వన్య మృగాలను పట్టి, అడవుల్లో విడిచిపెడతారు. అలాగే, సోలార్ ఫెన్సింగ్, బయోఫెన్సింగ్ వాడుతారు. వన్యప్రాణులను మన 'అతిథులు'గా చూడాలి. వాటిని తిరిగి అడవిలోకి పంపేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలి. అదే సమయంలో అడవుల పునరుద్ధరణకు పూనుకోవాలి. చిన్నా, పెద్ద తేడా లేకుండా పర్యావరణం పట్ల అవగాహన కలిగించాలి. మనిషిని, వన్యమృగాన్ని రక్షించే ఏకైక మార్గం?అడవులను, పర్యావరణాన్ని కాపాడుకోవడం అన్న సంగతి గుర్తించాలి. అడవులను నరికివేయడం,ఖనిజాల వెలికితీత పేరుతో కొండలను ధ్వంసం చేయడం వల్ల జరుగుతున్న దుష్పరిణామం ఇది. సహజవనరులను దోచుకోవడానికి అటవీ భూములను కట్టబెట్టడం, అభివృద్ధి పేరుతో ప్రకృతి సిద్ధమైన సహజ ఆవాసాలను, టూరిజం పేరుతో కొండలు, గుట్టలను ఛిద్రం చేయడం వంటి దుశ్చర్యల ఫలితమే ఈ ఫలితం అని గుర్తించాలి. ఇటీవల కాలంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటకల్లోని అటవీ పరిసర ప్రాంతాల్లో ఇలాంటి సంఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. ఇది కేవలం వన్యమృగాల దూకుడు మాత్రమే కాదు, మనిషి దుందుడుకు చర్యలకు ప్రతిస్పందన కూడా! అ వన్యప్రాణుల వలసకు మూల కారణం మానవాభివృద్ధి తెచ్చిన దురాశ. దేశంలో 1951లో 40.4 శాతం అటవీప్రాంతం ఉండగా, ఇప్పుడది 21.7 శాతానికి తగ్గినట్లు ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. ఫాస్ట్ ట్రాక్ ప్రాజెక్టులు, మైనింగ్, రోడ్లు, రియల్ ఎస్టేట్‌లు సహజ అడవులను మింగేస్తున్నాయి. దాదాపు 70 శాతం మంది భారతీయులు అడవులకు సమీపంలోనే నివసిస్తున్నారు. మనిషి– వన్యప్రాణుల సంఘర్షణ వల్ల ప్రతి సంవత్సరం 500 మందికి పైగా మరణిస్తున్నారని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. ఇది వందలాది వన్యమగాల మరణాలకూ కారణమౌతోంది. 'భూమి మనందరి ఆస్తి కాదు'. కానీ మనం అడవులను సొంత 'ఆస్తి'గా భావిస్తూ విధ్వంసానికి పాల్పడుతుండటం వల్లే ప్రకృతి తిరుగుబాటు చేస్తోంది. ఇటీవల తెలంగాణ,తూర్పుగోదావరి జిల్లా ప్రజలకు కొన్ని రోజుల పాటు కంటిమీద కునుకు లేకుండా చేసిందో పెద్దపులి. ఎట్టకేలకు అటవీశాఖ సిబ్బంది దానికి మత్తు ఇంక్షన్ ఇచ్చి పట్టుకున్నారు. తెలంగాణలోని జనగామ, సిద్ధిపేట జిల్లాల పరిధిలోనూ పెద్దపులి సంచారం కలకలం రేపింది. ఇళ్లలోకి, పంట పొలాల్లోకి పులి తదితర జంతుజాలం వచ్చేస్తున్నాయి. ఏనుగులు సైతం పంట పొలాల్లోకి వచ్చి ధ్వంసం చేస్తున్న ఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. నెమళ్లు వంటి అరుదైన పక్షులకూ భద్రత లేకుండాపోయింది. ఇది సహజ పర్యావరణ వ్యవస్థలను భంగపరచడంతో పాటు, జీవవైవి ధ్యాన్ని నిర్వీర్యం చేస్తోంది. ఒక చెట్టు పడిపోతే పది చెట్లను నాటడం అలవాటు చేయాలి. ఇప్పుడు దేశానికి కావాల్సింది అటవీ సంరక్షణ, ప్రకృతి విధ్వంసం ఆపడం. అడవుల నరికివేతను అరికట్టాలన్న దృఢనిర్ణయం, మానవుల నుంచి రక్షణ కల్పించడం అన్నది ఉద్యమంగా సాగాలి. ప్రకృతి మనకు ఇచ్చిన బహుమతి అడవి. మనం దాన్ని కాపాడుకోవడం ద్వారా మనలను మనం రక్షించుకోవాలి. ప్రకృతిపై మనిషికి అధికారం లేదు. బాధ్యత మాత్రమే వుంది అన్న విషయాన్ని గుర్తించాలి. అప్పుడే వన్యప్రాణులకు రక్షణ ఉంటుంది.

# ఎన్టీఆర్‌తో కార్తికేయ సినిమా






మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ ఎప్పటినుండో ఓ కథ రెడీ చేస్తున్నారు. అదే లార్డ్ కార్తికేయ సుబ్రహ్మణ్య స్వామి కథ. ఈ సినిమాకు గాడ్ ఆఫ్ వార్ అనే టైటిల్ కూడా ఫిక్స్ చేసినట్టు వార్తలు ఎప్పటినుండో వినిపిస్తున్నాయి. అయితే ఈసినిమాను ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తో చేస్తున్నట్టు లాంగ్ బ్యాక్ ఒక అనౌన్స్ మెంట్ కూడా ఇచ్చారు. హ్యాట్రిక్స్ హిట్స్ తర్వాత అల్లు అర్జున్– త్రివిక్రమ్ కాంబోలో ఒక భారీ మైథలాజికల్ చిత్రానికి శ్రీకారం చుట్టారు. కాని పుష్ప హిట్ తర్వాత త్రివిక్రమ్ సినిమా నుండి బన్నీ స్టెప్ అవుట్ అయ్యాడు. ఆ ప్లేస్ లోకి జూనియర్ ఎన్టీఆర్ వచ్చి చేరాడు. భారీ విజువల్స్, గ్రాండ్ సెట్స్, గ్లోబల్ స్టాండర్డ్స్‌తో రూ.1000 కోట్ల బడ్జెట్ తో ఈ సినిమా ఉంటుందని ఇండస్టీ సర్కిల్స్ లో వినిపించింది. త్రివిక్రమ్ మార్క్ షార్ప్ డైలాగ్స్, మైథలాజికల్ ఎలిమెంట్స్‌తో ఈ సినిమాను ప్రపంచ స్థాయి ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకుని రూపొందించనున్నారని టాక్ నడిచింది. అయితే ఇటీవల ఈ కథ మళ్లీ అల్లు అర్జున్ కాంపౌండ్ లోకి వచ్చిందని బాలీవుడ్ నుండి ఫీలర్లు వదిలారు. దాంతో ఈ సినిమాపై గందరగోళం నెలకొంది. తాజాగా సితార నాగవంశీ అనగనగ ఒక రాజు ట్రైలర్ ఈవెంట్ లో మాట్లాడుతూ' కాలర్ లు ఎగరేయడం ఇప్పుడు ఎం దుకులే. మే నెల నుండి కాలర్ ఎగరేద్దాం అని చెప్పాడు. దాంతో ఈ మూవీ జూనియర్ ఎన్టీఆర్ తోనే ఉంటుందని చెప్పకనే చెప్పేసాడు నాగవంశి. అన్ని అనుకున్నట్టు జరిగితే 2027 ఫిబ్రవరి లేదా మార్చిలో ఎన్టీఆర్ – త్రివిక్రమ్ సినిమా షూటింగ్ ప్రారంభం కానుంది.

# రెండో పెళ్లిపై లోకేష్ కనగరాజ్ రియాక్షన్..



కోలీవుడ్ సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ గురించి ఎంత చెప్పినా తక్కువే. యంగ్ హీరోలతో, స్టార్స్‌తో భారీ ప్రాజెక్ట్స్ తెరకెక్కిస్తూ.. తీరిక లేకుండా గడుపుతున్నారు. చేసినవి కొన్ని సినిమాలే అయినా, బాక్సాఫీస్ దగ్గర వందల కోట్లు కొల్లగొడుతూ పాన్ ఇండియా లెవల్లో పాపులర్ అయ్యారు. తమిళ హీరోలతోనే కాకుండా పాన్ ఇండియా హీరోలతో కూడా సినిమాలు చేస్తున్నారు. ప్రస్తుతం ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌తో 'ఎఎ-23' వంటి భారీ ప్రాజెక్టులు ప్లాన్ చేస్తూ బిజీగా ఉన్న లోకేష్, తన వ్యక్తిగత జీవితంపై వస్తున్న పుకార్లకు చెక్ పెట్టారు. గత కొద్దికాలంగా లోకేష్ ఒక స్టార్ హీరోయిన్‌తో ప్రేమలో ఉన్నారని, త్వరలోనే ఆమెను పెళ్లి చేసుకోబోతున్నారనే వార్తలు వైరల్ అవుతున్నాయి. తాజాగా, ఓ ఈవెంట్‌లో పాల్గొన్న లోకేష్ స్పందించి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. దీనిపై ఒక ఈవెంట్‌లో యాంకర్ ప్రశ్నించగా.. లోకేష్ తనదైన శైలిలో స్పందించారు. "నా మీద చాలా రూమర్స్ వచ్చాయి, కేవలం ఒక హీరోయిన్‌తోనే కాదు, చాలామందితో ముడిపెట్టారు. నాకు ఇప్పటికే ఒక కుటుంబం ఉంది. నేను ఫ్యామిలీ మ్యాన్‌ని" అని క్లారిటీ ఇచ్చారు. అయితే యాంకర్ కొంచెం ఎగతాళిగా 'మరి రెండో ఫ్యామిలీ ఆలోచన లేదా?' అని అడగ్గా, లోకేష్ సీరియస్‌గా "నేను సమాధానం చెప్పను" అంటూ అక్కడి నుంచి వెళ్ళిపోయారు.

# భారతదేశంలోని గొప్ప నటీమణుల్లో ఆమె ఒకరు



రణ్‌భీర్ కపూర్ తన ఇష్టమైన నటి రాణీ ముఖర్జీ 30 వసంతాల ప్రస్థానాన్ని సెలబ్రేట్ చేయటానికి భారతీయ సినీ పరిశ్రమ కలిసి ముందుకు రావటం చూసి చాలా సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా రణ్‌భీర్ కపూర్ మాట్లాడుతూ "రాణీ ముఖర్జీ సావరియా చిత్రంలో నాతో కలిసి నటించారు. నేనెంతో కష్టపడి నటించానని నాకు చెప్పి ప్రోత్సహించిన మొదటి వ్యక్తి తనే. నాకు, ఆమె జరిగిన సంభాషణను నేను మరచిపోలేను. నాకు అవసరమైన సమయంలో ఆమె మాటలు నాలో ఆత్మ విశ్వాసాన్ని నింపాయి. నేను రాణి ముఖర్జీని దగ్గరగా గమనించాను. నేను రాణి వర్క్‌ను చాలా దగ్గరగా గమనించాను. ఆమె గ్రేస్, ఛార్మ్, తెలివితేటలకు ముగ్ధుడినయ్యాను. రాణీ ముఖర్జీ తన 30ఏళ్ల సినీ ప్రయాణాన్ని సెలబ్రేట్ చేసుకోవటం నిజంగా అద్భుతం. రాణి ముఖర్జీ ఎప్పటికీ ప్రత్యేకమైన వ్యక్తిగా నేను భావిస్తాను. భారత దేశంలోని గొప్ప నటీమణుల్లో ఆమె ఒకరు. మన ఇండస్ట్రీ ఏంటో ఆమె తన పనితనంతో నిర్వచించారు. ఆమె ఎంచుకునే సినిమాలు, పాత్రలు ఇప్పుడు స్క్రీన్‌పై మహిళలను చూపించే విధానాన్ని మార్చాయి. రాణీ తన సినిమాలతో ప్రేక్షకులను మెప్పించాలనుకున్నారు. ఆమె మనకు అందించిన చిత్రాలు, వాటి తీపి గుర్తులను మనం మరచిపోలేం. అందుకు ఆమెకు ధన్యవాదాలు. మనల్ని నటనతో మెప్పించటానికి, సంతోషపరచటానికి జీవితాన్ని ఇచ్చిన ఎంటరటైనర్ ఆమె.

## ప్రెగ్నెన్సీ పుకార్లపై అవికా గోర్ ఫైర్..

# నిజం ఇదే అంటూ క్లారిటీ ఇచ్చిన నటి




సోషల్ మీడియాలో తన గురించి వైరల్ అవుతున్న ప్రెగ్నెన్సీ వార్తలపై నటి అవికా గోర్ గట్టిగా స్పందించింది. ఎలాంటి ఆధారం లేకుండా తన వ్యక్తిగత జీవితాన్ని లక్ష్యంగా చేసుకుని తప్పుడు ప్రచారాలు చేయడంపై ఆమె అసహనం వ్యక్తం చేసింది. నెటిజన్లలో చక్కర్లు కొడుతు న్న ఈ రూమర్స్‌లో ఏమాత్రం నిజం లేదని స్పష్టం చేసిన అవికా, ఇలాంటి నిరాధార వార్తలను నమ్మవద్దని అభిమానులను కోరింది. ఈ సందర్భంగా అవికా మాట్లాడుతూ, "నా గురించి వస్తున్న ప్రెగ్నెన్సీ రూమర్స్ అన్నీ పూర్తిగా ఫేక్. అలాంటిదేమీ జరగలేదు. దయచేసి అబద్ధపు వార్తలను నమ్మకండి" అంటూ స్పష్టమైన క్లారిటీ ఇచ్చింది.

అయితే అదే సమయంలో ఆమె మరో ఆసక్తికర వ్యాఖ్య చేసింది. "ఇంకో నిజమైన వార్త మాత్రం ఉంది. అది ఏంటో త్వరలోనే అందరితో పంచుకుంటాం" అని చెప్పడంతో, ఆమె నుంచి రాబోయే గుడ్ న్యూస్ ఏంటన్న ఆసక్తి ఒక్కసారిగా పెరిగింది. ఈ కామెంట్స్‌తో సోషల్ మీడియాలో మరోసారి చర్చ మొదలైంది. టెలివిజన్ రంగం నుంచి సినిమా ఇండస్ట్రీకి విజయవంతంగా అడుగుపెట్టిన అవికా గోర్, తన నటనతో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. ఇటీవల ఆమె వ్యక్తిగత జీవితం కూడా వార్తల్లో నిలుస్తోంది. 2025లో తన దీర్ఘకాల బాయ్‌ఫ్రెండ్ మిలింద్ చాంద్వానితో అవికా వివాహ బంధంలోకి అడుగుపెట్టింది. హైదరాబాద్‌లో ఒక స్నేహితుడి పార్టీ సందర్భంగా పరిచయం అయిన వీరి స్నేహం క్రమంగా ప్రేమగా మారింది. జూన్ 2025లో నిశ్చితార్థం చేసుకున్న ఈ జంట, ఆ తర్వాత తమ బంధాన్ని మరింత బలపర్చుకుంది. ఇద్దరూ కలిసి 'పతి పత్నీ ఔర్ పంగా' అనే షోలో పాల్గొనడం అప్పట్లో హాట్ టాపిక్‌గా మారింది.

ఆ షో సెట్స్‌లోనే వీరు వివాహం చేసుకోవడం సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారి తీసింది. పెళ్లి తర్వాత కూడా అవికా తన కెరీర్‌పై పూర్తి దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ప్రెగ్నెన్సీ పుకార్లకు ఫుల్ స్టాప్ పెట్టిన అవికా, తాను త్వరలో చెప్పబోయే మరో నిజమైన వార్త ఏమిటన్న దానిపై అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తించింది. ఆ గుడ్ న్యూస్ ప్రొఫెషనల్ జీవితానికి సంబంధించినదా? లేక వ్యక్తిగత జీవితానికి సంబంధించినదా? అన్నది తెలియాలంటే మరికొంత కాలం వేచి చూడాల్సిందే.

# కమిటీ కుర్రోళ్ళు డైరెక్టర్‌తో మెగా ప్రిన్స్ సినిమా..?



మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ ప్రస్తుతం మంచి హిట్ కోసం కష్టపడుతున్నారు. ఇందులో భాగంగా ఆయన నటిస్తున్న లేటెస్ట్ హారర్ కామెడీ జానర్ ఎంటర్టైనర్ మూవీ 'కొరియన్ కనకరాజు'.
మేర్లపాకగాం తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో యంగ్ బ్యూటీ రీతికా నాయక్ హీరోయిన్‌గా నటిస్తోంది. అలాగే, సీనియర్ నటి తులసి, సత్య కీలక పాత్రలు పోషిస్తున్నారు. యువీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్టైన్మెంట్స్ సంస్థలు భారీ స్థాయిలో సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. మ్యూజిక్ లెజెండ్ తమన్ మ్యూజిక్ అందిస్తున్నారు. వీరిద్దరి కాంబోలో వచ్చిన 'తొలిప్రేమ' మంచి మ్యూజి కల్ హిట్‌గా నిలిచింది. దీంతో ఈ మూవీపై భారీ హైప్ క్రియేట్ అవుతోంది.ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా సాగుతుండగా... ఈ స మ్మర్‌కు సినిమా ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేలా ప్లాన్ చేస్తున్నారు. గత కొంతకాలంగా వరుణ్ తేజ్ ఖాతాలో సరైన హిట్ పడలేదు. ఈ మూవీతోనైనా మంచి హిట్ కొట్టాలని అంతా భావిస్తున్నారు. ఈ క్రమంలో మరో న్యూస్ నెట్టింట చక్కర్లు కొడుతోంది, వివరాల్లోకి వెళితే.. కొరియన్ కనకరాజు సినిమా పూర్తయిన తర్వాత నిహారిక నిర్మాణంలో సినిమా చేసే అవకాశాలు ఉన్నాయి. వరుణ్ పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ ప్రొడక్షన్ హౌస్ స్టార్ట్ చేసిన నిహారిక మొదట వెబ్ సిరీస్‌లు ప్రొడ్యూస్ చేశారు. 'కమిటీ కుర్రాళ్ల' సినిమాతో వెండితెరపైకి నిర్మాతగా అడుగుపెట్టారు. అది మంచి విజయం సాధించింది.

# ఎట్టకేలకు అసలు విషయం బయటపెట్టిన సింగర్



బాలీవుడ్ హాట్ బ్యూటీ దిశా పటానీ మళ్ళీ వార్తల్లో నిలిచింది. ఈసారి తన సినిమాల కంటే వ్యక్తిగత విషయాల వల్లనే నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది. టైగర్ ష్రాఫ్‌తో లాంగ్ రిలేషన్‌షిప్‌కు బ్రేక్ పడిన తర్వాత, ఈ భామ పంజాబీ పాప్ సింగర్ తల్విందర్ సింగ్‌తో ప్రేమలో ఉందంటూ గత కొన్ని రోజులుగా బాలీవుడ్ మీడియా కోడై కూస్తోంది. కృతి సనన్ సోదరి నుపుర్ సనన్ పెళ్లి వేడుకల్లో దిశా, తల్విందర్ జం టగా సందడి చేయడంతో ఈ పుకార్లు షికారు చేశాయి. వీరిద్దరూ కలిసి దిగిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడి యాలో వైరల్ అవ్వడంతో, దిశా కొత్త ప్రియుడు ఇతడేనంటూ నెటిజన్లు ఫిక్స్ అయిపోయారు. తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న తల్విందర్ సింగ్ (ుజీశ్రీలితినిటవతీ ూతినిణష్ప్ర)ఈ వార్తలపై ఘాటుగానే స్పందించాడు. "మాపై ఇంత త్వరగా అందరి దృష్టి పడుతుందని ఊహించలేదు. మేం ఒకరినొకరు పరిచయమై కొద్ది కాలమే అవుతోంది. ప్రస్తుతం ఒకరి గురించి ఒకరం తెలుసుకునే ప్రయత్నంలో ఉన్నాం. ఇలాంటి పుకార్ల వల్ల వచ్చే ఒత్తిడిని మేం కోరుకోవడం లేదు. మా మధ్య ఉన్నది కేవలం స్నేహం మాత్రమే. దయచేసి తప్పుడు వార్తలు ప్రచారం చేయకండి" అని తల్విందర్ స్పష్టం చేశాడు.అయితే, ఇంటర్వ్యూ చివరలో యాంకర్ అడిగిన ఓ ప్రశ్నకు తల్విందర్ ఇచ్చిన సమాధానం ఇప్పుడు మరింత ఆసక్తికరంగా మారింది. "మీకు ప్రేమపై నమ్మకం ఉందా?" అని అడగ్గా.. "నేను ప్రతిరోజూ ప్రేమిస్తూనే ఉంటాను, ఇప్పుడు కూడా ప్రేమిస్తున్నాను" అంటూ నవ్వుతూ బదులిచ్చాడు. దీంతో అతను దిశాను ఉద్దేశించే ఈ కామెంట్స్ చేశాడా? అనే చర్చ మళ్ళీ మొదలైంది. కొంతమంది ట్విస్ట్ అదిరిపోయిందని అంటున్నారు.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. RNI. NO: TELTEL/2023/88215